


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 23 సోమవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 278

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## ఇరాన్‌పై అమెరికా దాడులు

- ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ
- ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు స్థావరాలపై భారీ వైమానిక దాడులు
- అమెరికా దాడుల్లో సైనికులు,ప్రజలు కలిపి దాదాపు 865 మంది మృతి
- అమెరికా దాడులను ఖండించిన ఇరాన్..హక్కుల ఉల్లంఘనగా అభివర్ణన
- ఇరాన్‌లో తక్షణశాంతి కావాలంటూ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ఫోన్లో ప్రధాని మోడీ

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలోకి అమెరికా ప్రవేశించింది. అమెరికా వైమానిక దళం బీ2 బాంబర్ విమానాలు ఆదివారం తెల్లవారుజా మున ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు స్థావరాలపై భారీ వైమానిక దాడులు చేశాయి. ఇరాన్‌లోని కీలకమైన మూడు అణు కేంద్రాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడులో ఆ అణు కేంద్రాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. అంతకుముందు, ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అమెరికా కలగజేసుకోవద్దని గట్టి వార్నింగ్ ఇచ్చింది ఇరాన్. ఒకవేళ అమెరికా తమ మధ్యలోకి వస్తే కోలుకోలేని డేమేజ్ చేస్తామని హెచ్చరించింది. అంతేకాకుండా అమెరికా చేసిన దాడులు పశ్చిమాసియాలో పూర్తి స్థాయికి తెరలేపుతాయని ఇరాన్ విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ వార్నింగ్‌లను పట్టించుకోని అమెరికా.. మధ్యలో వచ్చి దాడులు చేసింది. ఈ దాడుల్లో సైనికులు, ప్రజలు కలిపి దాదాపు 865మంది చనిపోయారు. ఈ దాడులు జరిగిన



కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ సమాచారాన్నిఎక్స్ వేదికగా అందించారు. ప్రధాని మోడీ ఇలా రాసుకొచ్చారు. "నేను ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితిని మేము వివరంగా చర్చించాం. సైనిక వివాదంపై నేను తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. ఉద్రిక్తతలను వెంటనే

## ఆయిల్‌రంగంలో సంక్షోభం



- హర్మూజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం..!
- ప్రపంచంలో చమురు రవాణాకు హర్మూజ్ జలసంధి కీలకం
- అమెరికాలో ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం
- ప్రపంచవ్యాప్తంగా పెరగునున్న చమురు ధరలు..?

2

**టెహ్రాన్-నవభూమిబ్యూరో**

ఇరాన్‌లోని 3 అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసింది. ఈ క్రమంలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్నది. హర్మూజ్ జలసంధిని మూసివేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ సైతం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధ్రువీకరించింది. ప్రపంచంలో చమురు రవాణాకు హర్మూజ్ జలసంధి కీలకం. ఈ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 30శాతం ఇక్కడి నుంచే రవాణా అవుతుంది. భారత్ చమురు దిగుమతులకు సైతం హర్మూజ్ జలసంధి కీలకమే. ఇది పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంతో కలుపుతుంది. ఇరుకైన ప్రదేశంలో దాదాపు 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఇరుకైన ఛానల్, ఇరాన్ (ఉత్తరం)ను అరేబియా ద్వీపకల్పం (దక్షిణం) నుంచి వేరు చేస్తుంది.

ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ దాదాపు రెండుకోట్ల బ్యారెల్స్ చమురు వివిధ దేశాలకు వెళ్తుంటుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి జలసంధి ద్వారా ఎగుమతి అవుతుంది. కూడ్రాయిల్‌తో పాటు గ్యాస్ రవాణాకు సైతం ఈ

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై దృష్టి పెట్టండి

- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.
- నాన్ ట్యాక్స్ రెవెన్యూపై దృష్టి పెట్టండి: అధికారులకు భట్టి ఆదేశాలు
- ఆర్థిక నిబద్ధతతో వ్యవహరించాలని సూచన
- పాత పథకాలు ఆపకుండా కొత్త సంక్షేమ పథకాలు
- రూ.33,600 కోట్ల విలువైన కొత్త పథకాల అమలుపై దృష్టి
- ఆదాయ వనరుల విస్తరణకు భూముల అమ్మకాలు కీలకం
- గనుల నుంచి రాయల్టీలు, సేవా ఛార్జీలపై సమగ్రంగా దృష్టి
- బడ్జెట్‌లో అసమతుల్యత సవరణపై దృష్టి
- అన్ని శాఖలకు సమాన నిధుల పంపిణీపై జాగ్రత్త తీసుకోవాలని సూచన




2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయాలనే సంకల్పంతో, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్-కమిటీ ఛైర్మన్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ పన్నురహిత ఆదాయ వనరులను పెంచడంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో నిర్వహించిన సబ్-కమిటీ మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి ఈ అంశంపై సమగ్రంగా చర్చించారు. గనుల రాయల్టీలు, అటవీ ఉత్పత్తులు, భూముల అమ్మకాలు, వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించిన రుసుములు, ఛార్జీలు వంటి పన్నురహిత మార్గాలు ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన తోడ్పాటునిస్తాయి. వీటిని మరింత సమర్థవంతంగా వసూలు చేయడం ద్వారా సంక్షేమ కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధుల లభ్యత పెరుగుతుందని

## మంటల్లో బెలూన్

- గగనతలంలో మరో ఘోరం..
- మంటల్లో హాట్ ఎయిర్ బెలూన్..
- 8 మంది మృతి..13మందికి గాయాలు
- వీడియోలు సోషల్ మీడియాలో వైరల్
- బ్రెజిల్‌లోని శాంటా కేథరినాలో ఘటన



**బ్రెజిల్-నవభూమిబ్యూరో:** గగనతలంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని.. 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బ్రెజిల్‌లోని శాంటా కేథరినాలో సంభవించింది. గాల్లో ఎగురుతున్న హాట్ ఎయిర్ బెలూన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగి కిందపడిపోయింది. దీంతో బెలూన్‌లోని ఎనిమిది మంది చనిపోగా.. మరో 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అహ్మదాబాద్ విమానాశ్రయంలో లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన మాదిరిగానే ఈ బెలూన్ కూడా కూలిపోతూ మంటల్లో కాలిపోయింది. ఎయిరిండియా ప్రమాదంలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బెలూన్‌లో పైలట్‌తో సహా 21 మంది ఉన్నారు. గాల్లోకి ఎగిరిన తర్వాత బెలూన్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో బెలూన్ కాలిపోతూ కిందపడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన 13 మందిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై స్థానిక గవర్నర్ జోర్గిన్హో మెల్లో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయని ఆయన తెలిపారు.

## ఆ ఇళ్ల జోలికి వెళ్లం..!

- గుడ్ న్యూస్ చెప్పిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- హైడ్రా ఏర్పాటు తర్వాత అక్రమ కట్టడాలు నిర్మిస్తే వాటి తొలగింపు
- గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వాటిని పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు హైడ్రా యత్నం

2



## స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు

- మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం
- స్థానిక సంస్థల ఎన్నికలపై టీపీసీసీ చీఫ్ మహేష్ క్లారిటీ
- బనకచర్ల విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గేదేలేదు
- ఫోన్లు ట్యాప్ అయిన వారి పేర్లు వెల్లడించాలని సిట్‌కు వినతి

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదని.. మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బనకచర్ల విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గదంటూ స్పష్టం చేశారు.



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి నేర చరిత్ర ఉందని.. కాంగ్రెస్ ముఖ్య నేతలు, పారిశ్రామికవేత్త ఫోన్లు ట్యాప్ చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అంటూ వ్యాఖ్యానించారు. మొత్తం 650 మంది ఫోన్లు ట్యాప్

## జగన్ డ్రైవర్ అరెస్ట్

- పల్నాడు జిల్లా పర్యటనలో వైసీపీ కార్యకర్త మృతి
- జగన్ కారు ఢీకొనే సింగయ్య చనిపోయినట్లు గుర్తించిన పోలీసులు
- ఘటనకు కారకుడిగా జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిని బాధ్యుడిని చేస్తూ ఏ-1,జగన్‌ను ఏ2గా చేర్చిన పోలీసులు
- జగన్ కారు కింద పడలేదంటూ వీడియోలు విడుదల చేసిన వైసీపీ



**గుంటూరు-నవభూమిబ్యూరో:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇవాళ చంద్రబాబు సర్కార్ పెద్ద షాకే ఇచ్చింది. తాజాగా పల్నాడు జిల్లా టూర్ లో భాగంగా భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్యలో నుంచి వేగంగా కారు దూసుకెళ్లడంతో సింగయ్య అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. తొలుత ఈ ఘటనకు జగన్ కాన్వాయ్‌లో అనధికారికంగా వచ్చిన కారే కారణమని భావించినా తాజాగా వీడియో బయటకు రావడంతో అందులో జగన్ కారు కింద పడే అతను చనిపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్ లో మార్పులు చేసిన గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు.. జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిని ఈ ఘటనకు బాధ్యుడిని చేస్తూ ఏ1గా కేసు పెట్టారు. అలాగే జగన్ ను ఏ2గా చేర్చారు. వీరితో పాటు సదరు కారు యజమానిని ఏ3గా చేర్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసి కోర్టుకు మెమో సమర్పించాలని పోలీసులు నిర్ణయించారు. దీంతో ఈ కేసులో పోలీసుల తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ కేసులో జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ రోజు అతను నడిపిన జగన్ కారు నెంబర్ AP 40 DH 2349గా గుర్తించారు. జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్సీపీ పేరిట ఈ కారు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ప్రమాదం జరిగిన రోజు 304 సెక్షన్‌తో కేసు నమోదు చేశారు. ఇప్పుడు జగన్ కారు కింద పడే సింగయ్య చనిపోయినట్లు వీడియో ఆధారాలు లభించడంతో ఎఫ్ఐఆర్‌లో అదనంగా 304 పార్ట్ 2 కూడా చేర్చనున్నారు. అలాగే బీఎన్ఎస్ సెక్షన్ 105 ను కూడా చేర్చబోతున్నారు. తద్వారా జగన్ ను కూడా అరెస్ట్ చేస్తారనే ప్రచారం ఊపందుకుంది.

### విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



8 'రెట్రో' ఈవెంట్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు

### ఎమర్జెన్సీగా క్యాష్ కావాలా?




11 .. క్రెడిట్ కార్డు లోన్ మెడికల్ ఎమర్జెన్సీ..

### వైసీపీ కీలకనేత సజ్జలపై క్రిమినల్ కేసు

రాజధాని మహిళలపైన మరోమారు అనుచిత వ్యాఖ్యలు



2

### ట్రంప్‌ను నోబెల్ పురస్కారానికి పాక్ సిఫారసు



5 తీవ్రస్థాయిలో స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

### నాన్‌వెజ్ ప్రియులకు గుడ్‌న్యూస్..



2 తగ్గిన చికెన్ ధర, కేజీ ఎంతంటే..?

### ఒక్క బైక్‌పై 233 పెండింగ్ చాలాన్లు!



2 కాజీపేటలో ట్రాఫిక్ పోలీసులను ఆశ్చర్యపరిచిన సంఘటన

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | సోమవారం | 23 । జూన్ । 2025


## గంజాయి తనిఖీలకు వెళ్లి.. కానిస్టేబుల్ మృతి



నగరంలోని కుత్బుల్లాపూర్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ ఇంట్లో గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న బాలనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లి.. తనిఖీలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఓ కానిస్టేబుల్ నిల్చున్న చోటే కుప్పకూలారు... కుత్బుల్లాపూర్ లో విషాదం చోటు చేసుకుంది. ఓ ఇంట్లో గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న బాలానగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులుతనిఖీలకు వెళ్లారు. ఇంట్లో తనిఖీలు చేస్తుండగా ఓ కానిస్టేబుల్ ప్రవీణ్(39) నిల్చున్న చోటే కుప్పకూలిపోయారు. అది గమనించిన తోటి సిబ్బంది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే కానిస్టేబుల్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గుండె పోటు కారణంగా ప్రవీణ్ మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. ప్రవీణ్ మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. కానిస్టేబుల్ మృతితో బాలానగర్ జోన్ ఎస్‌వోటీ బృందం తీవ్ర దిగ్భ్రాంతి చెందింది.

ములుగు జిల్లాలో మరో ఘటన జరిగింది. గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ రేగా చుక్కారావు (39) మృతి చెందారు. ములుగు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన స్వస్థలం తాడ్వాయి మండలం కామారం. చుక్కారావు మృతితో ఆ కుటుంబంలో విషాదా ఛాయలు అలుముకున్నాయి.

## నవ వార్త



## నాన్‌వెజ్ ప్రియులకు గుడ్‌న్యూస్.. తగ్గిన చికెన్ ధర, కేజీ ఎంతంటే..?



**హైదరాబాద్-నవభూమి:** సండే వచ్చిందంటే చాలు కొందరికి ముక్క లేనిదే ముద్ద దిగదు. ముఖ్యంగా తెలంగాణ వాసులకు ఆదివారం నాన్ వెజ్ ఖచ్చితంగా ఉండాల్సిందే. ఆర్థిక పరిస్థితిని భట్టి కొందరు మటన్ తెచ్చుకుంటే మరికొందరు చికెన్, చేపలతో సండే విందును కంప్లీట్ చేస్తుంటారు. అయితే మటన్ కేజీ రూ. 1000 వరకు పలుకుతుండగా.. నిన్న మొన్నటి వరకు చికెన్ కూడా రూ. 250 వరకు పలికింది. తాజాగా చికెన్ ధరలు దిగొచ్చాయి. గత కొంతకాలంగా మాంసం ధరలు వినియోగదారులను ఆందోళనకు గురి చేయగా.. తాజాగా తగ్గాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు (జూన్ 22) చికెన్ ధర లు గత వారంతో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. కిలోపై రూ. 20 నుంచి రూ. 35 వరకు తగ్గుదల కనిపించింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కిలో చికెన్ వారం క్రితం వరకు రూ.230-రూ.250 మధ్య పలికింది. ఇవాళ చాలా ప్రాంతాల్లో రూ. 200 కేజీ చొప్పున విక్రయిస్తున్నారు. ఏపీలోని విజయవాడ, రాజమండ్రిలోనూ కిలో చికెన్ ధర రూ. 220 పలుకుతోంది. అయితే డిమాండ్‌ను బట్టి కొన్ని ప్రాంతాల్లో కిలో రూ. 240 వరకు కూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా త్వరలో ఆషాడ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో కోళ్ల ధరలు, తద్వారా చికెన్ రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని చికెన్ షాప్ యజమానులు అంచనా వేస్తున్నారు. ఈ మాసంలో చాలా మంది మాంసాహారం తినడానికి దూరంగా ఉండటం వల్ల సాధారణంగా డిమాండ్ తగ్గి ధరలు తగ్గుతాయి, కానీ ఈసారి కోళ్ల పెంపకం ఖర్చులు, ఇతరత్రా కారణాల వల్ల ధరలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మొత్తంగా ప్రస్తుతానికి చికెన్ కొనుగోలు చేసే వారికి మాత్రం తగ్గిన ధరలు గుడ్‌న్యూసే అని చెప్పొచ్చు. భవిష్యత్తులో ధరల పెరుగుదలకు సిద్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కాగా, బర్ ఫ్లూ భయాలతో గత నాలుగు నెలల క్రితం చికెన్ ధరలు అమాంతం తగ్గాయి. ఇప్పుడిప్పుడే ధరలు సాధారణ స్థితికి వస్తుండటంతో ఫౌల్ట్రీ యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఒకేసారి 3 నెలల రేషన్.. తెలంగాణ ప్రభుత్వం ఎదుట డీలర్ల కొత్త డిమాండ్



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకానికి లబ్ధిదారుల నుంచి అనుహ్య స్పందన వస్తోంది. రేషన్ దుకాణాల వద్ద భారీ సంఖ్యలో ప్రజలు క్యూ కడుతున్నారు. ఇక కేంద్రం సూచనలతో మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తుండటంతో.. ఈ నెల 1వ తేదీ నుంచీ ప్రజలు రేషన్ కోసం బారులు తీరుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రేషన్ దుకాణాల వద్ద గంటల తరబడి నిలబడి రేషన్ తీసుకోవాల్సి వస్తోందని లబ్ధిదారులు చెబుతున్నారు.మూడు జిల్లాల పరిధిలో (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి) ప్రభుత్వం దుకాణాలకు కేటాయించిన కార్డుల కన్నా ఎక్కువ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చిన కుటుంబాలు, సొంత గ్రామాల్లో రేషన్ కార్డులు ఉన్నప్పటికీ రాజధాని నగరంలోనే రేషన్ తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న కార్డుల సంఖ్య కన్నా నెలకు 1.25 లక్షల కార్డులకు అదనంగా బియ్యం పంపిణీ చేయాల్సి వస్తోంది. ఈ కారణంగా రేషన్ డీలర్లకు అదనపు భారంతో పాటు పనిగంటలు గణనీయంగా పెరుగుతున్నాయి. డీలర్లు రెండు దఫాలుగా రేషన్ కోటాను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.పట్టణాల్లో నెల పొడవునా రేషన్ దుకాణాలు జనంతో సందడిగా మారగా.. గ్రామాల్లో మాత్రం వారం రోజుల్లోనే సన్నబియ్యం పంపిణీ పూర్తవుతోంది. గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన కార్డుల్లో 25 శాతం వరకు పట్టణాల్లోనే బియ్యం తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల శాఖ గుర్తించింది. ముఖ్యంగా ఉప్పల్, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, హయత్‌నగర్, రాజేంద్రనగర్, కూకట్‌పల్లి, మలక్‌పేట, అంబర్‌పేట, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని దుకాణాల్లో వలస కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో ఈ ప్రాంతాలకు చెందిన డీలర్లకు రైస్ కోటా ఎక్కువ కేటాయిస్తున్నారు.పెరుగుతున్న కార్డుల సంఖ్యకు అనుగుణంగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పట్టణాల్లో గతంలో ఒక్కో డీలర్‌కు 1200 కార్డులు కేటాయించగా.. ఆన్‌లైన్ విధానం వచ్చాక 1500 కార్డులకు పైగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో డీలర్ల తొలగింపు కారణంగా.. పక్క డీలర్లకే బాధ్యతలు అప్పగించారు. దీంతో ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్లకు అదనపు భారంతో పాటు, సహాయకులను నియమించుకోవడంతో ఆర్థిక భారం కూడా పెరుగుతోంది. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి, రేషన్ పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాలని డీలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎడ్‌సెట్ ఫలితాల్లో అమ్మాయిల హవా

**హైదరాబాద్-నవభూమి:** రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ వీ బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ సారి 96.38% అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలు సత్తాచాటారు.30,944 మంది అభ్యర్థులు క్వాలిఫై కాగా, వీరిలో 25,220 మంది అమ్మాయిలే ఉన్నారు. అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు 4.5రెట్లు ఎక్కువగా క్వాలిఫై అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన వీ గణపతి శాస్త్రి 126 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచాడు. టాప్ 10 ర్యాంకుల్లో 7 ర్యాంకులు అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఆగస్టులో సీట్ల భర్తీ కోసం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

## ఒక్క బైక్‌పై 233 పెండింగ్ ఛలానాలు..



**హైదరాబాద్-నవభూమి:** సాధారణంగా టూ వీలర్ వాహనంపై బయటకు వెళ్లాలంటే వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు, వారి నియమాలు గుర్తుకొస్తాయి. ఆర్.సి. బుక్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, హెల్మెట్ వంటి నిబంధనలను పాటించకపోతే ఛలాన్లు తప్పవని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒకటి రెండు ఛలాన్లు ఉన్నా రోడ్డుపై వెళ్లాలంటే భయపడి, జాగ్రత్తగా ఉంటారు. కానీ.. వరంగల్‌లో ఒక యువకుడు ట్రాఫిక్ పోలీసులనే ఆశ్చర్యపరిచాడు. అతను నడుపుతున్న స్కూటీపై ఏకంగా 233 పెండింగ్ ఛలాన్లు , రూ.45,350 జరిమానా ఉండటం చూసి ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు.ఈ ఆశ్చర్యకరమైన సంఘటన కాజీపేట్‌లో జరిగింది. ట్రాఫిక్ సీఐ వెంకన్న వాహన తనిఖీ చేస్తుండగా.. ఒక స్కూటీని ఆపి తనిఖీ చేశారు. ఆ స్కూటీపై ఉన్న ఛలాన్ల సంఖ్య చూసి ఆయన షాక్‌కు గురయ్యారు. 2016 నుంచి ఈ స్కూటీపై మొత్తం 233 ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన ఛలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వీటి మొత్తం జరిమానా రూ.45,350. సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో జరిమానాలు ఉన్న వాహనాలు త్వరగా పట్టుబడతాయి, కానీ అస్లాం చాకచక్యం పోలీసులను నివ్వెరపరిచింది.ఈ 233 ఛలాన్లలో ఎక్కువ భాగం హెల్మెట్ లేకుండా వాహనం నడిపినందుకే నమోదు అయ్యాయి. ఈ టూవీలర్ ఎక్కువగా కరీంనగర్, హైదరాబాద్, వరంగల్‌లో తిరిగినట్లు పెండింగ్ ఛలానాల రికార్డుల ద్వారా తెలుస్తోంది. పోలీసులు అతని స్కూటీని సీజ్ చేసి, పెండింగ్ జరిమానాలను వసూలు చేసే పనిలో పడ్డారు.ఈ కేసులో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. గతేడాది కరీంనగర్ కు చెందిన వ్యక్తి నుంచి తాను వాహనం కొన్నట్లు తెలిపాడు. దానిపై ఇన్ని ఛలాన్లు ఉన్నట్లు తనకు తెలియదని పోలీసులకు చెప్పాడు. అయితే.. ఈ స్కూటీకి ఉన్న మరో విచిత్రమైన పరిస్థితి ఏంటంటే.. దాని విలువ సుమారు రూ.20,000 కూడా ఉండదు, కానీ దానిపై ఉన్న జరిమానా మాత్రం రూ.45,350. అంటే.. స్కూటీ విలువ కంటే జరిమానా రెట్టింపునకు పైగా ఉంది. చలాన్లు చెల్లించడానికి తన దగ్గర అంత డబ్బు కూడా లేదని అస్లాం ఆవేదన వ్యక్తం చేశాడు.

ఈ ఘటన వరంగల్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, వాహనదారుల నిర్లక్ష్యంపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు కేవలం చిన్న తప్పిదాలు కావని, అవి తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని పోలీసులు నిరంతరం హెచ్చరిస్తుంటారు. అస్లాం వంటి సంఘటనలు ట్రాఫిక్ పోలీసులకు ఒక సవాలుగా మారాయి. ఈ సంఘటన స్థానిక వార్తల్లో ప్రముఖంగా నిలిచి.. వాహనదారులకు ఒక హెచ్చరికగా మారింది.

## ఆయిల్‌రంగంలో సంక్షోభం

**(1వపేజీ తరువాయి)** జలసంధి కీలకం. మూడింట ఒక వంతు గ్యాస్ సైతం ఈ మార్గం నుంచే పలు దేశాలకు వెళ్తుంది. చమురు రవాణాకు ఎంతో ముఖ్యమైన జలసంధిని మూసివేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడనుందని విశ్లేషకులు అంచనా. భారత్ తన అవసరాల్లో 90శాతం ముడి చమురును వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో 40శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ దేశాల నుంచి భారత్ ఎక్కువగా చమురును దిగుమతు చేస్తుంటుంది.చమురుతో వచ్చే నౌకలు ఒమన్, ఇరాన్ సముద్రమార్గంలో ఉన్న హర్మూజ్ జలసంధి నుంచి ప్రయాణిస్తూ దేశానికి చేరుకుంటాయి. మరో వైపు ప్రపంచదేశాలు వినియోగించే గ్యాస్‌లో 20శాతం ఇక్కడి నుంచే సరఫరా అవుతుంది. క్రూడాయిల్, గ్యాస్ నౌకలన్నీ ఈ జలసంధి ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఇరాన్ నిర్ణయం నేపథ్యంలో ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, హర్మూజ్ జలసంధి మూసివేతతో భారత్‌పై ప్రభావం పడే అవకాశాలున్నా.. రష్యా, అమెరికా, బ్రెజిల్ ద్వారా దిగుమతి చేసుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలున్నాయని పరిశ్రమ విశ్లేషకులు తెలిపారు. ఇరాన్ నిర్ణయం నేపథ్యంలో చమురు ధరలు బ్యారెల్‌కు 80 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. క్రూడాయిల్ ప్రస్తుతం బ్యారెల్‌కు 74డాలర్లకుపైగా ఉండగా.. బ్రెంట్ 77.27 డాలర్లు పలుకుతున్నది.

## భర్తను సుపారీ ఇచ్చి మరీ హతమార్చింది

**గద్వాల-నవభూమి:** మేఘాలయ హనీమూన్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. పెళ్లి జరిగిన కొద్ది రోజులకే హనీమూన్‌కని వెళ్తే.. అక్కడ తన ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను సుపారీ ఇచ్చి మరీ హతమార్చింది ఆ మహాతల్లి. అంతేనా.. చేసిందంతా చేసి ఏమీ ఎరుగనట్టు మహానటి రేంజ్‌లో యాక్టింగ్ చేసింది. కానీ.. చివరికి పాపం పండి.. అసలు విషయం తెలిసిపోయింది. అయితే.. అచ్చంగా ఆ ఘటనను గుర్తుచేసేలా తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మరో విషాదం వెలుగుచూసింది. పెళ్లయిన నెల రోజులకే నవవరుడు అదృశ్యమై.. ఐదు రోజుల తర్వాత విగతజీవిగా కనిపించిన ఘటన.. ఇప్పుడు గద్వాలలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.గద్వాల పట్టణంలోని గంట వీధికి చెందిన తేజేశ్వర్ అనే యువకుడు.. లైసెన్స్ సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 17వ తేదీ నుంచి తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఏదో పని మీద వెళ్లి ఉంటాడులే.. వచ్చేస్తాడు అనుకున్నారు.

## ఆ ఇళ్ల జోలికి వెళ్లం..!

**హైదరాబాద్-నవభూమి:** (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతేడాది జులై 19న హైడ్రా ఏర్ప డిందని.. అంతకుముందు ఉన్న ఇళ్లతోపాటు.. అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న భవ నాల జోలికి వెళ్లమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటు అయిన తర్వాత అక్రమ కట్టడాలు నిర్మిస్తే వాటిని తొలగిస్తామని తెలిపారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ అంటే కూల్చివేతలు.. ధ్వంసం కాదని పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు ఉన్న ఇళ్లతోపాటు.. అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న భవనాల జోలికి వెళ్లమని క్లారిటీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల ఉంటుందని.. ఈ కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని ఈ మేరకు బ్యాంకర్లకు కమిషనర్ రంగనాథ్ సూచించారు. తాజాగా ఇనిస్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్ రిజిస్టర్డ్ వాల్యూయర్స్ ఫౌండేషన్, హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫర్మేటివ్ ఎరాలో వాల్యుయేషన్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా లక్ష్యాలు, దాని విధివిధానాలను వివరించారు.

ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెరిగిపోయిందని అన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధారించడంలో ఎంత ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. టెక్నాలజీ మానవ పరిశీలనకు ప్రత్యామ్నాయం కాదని రంగనాథ్ తెలిపారు. ఏఐ అనేది ఒక సాధనం మాత్రమేనని, తుది నిర్ణయం తీసుకునే అధికారం మనిషికే ఉంటుందన్నారు. హైదరాబాద్ మహా నగరానికి వరద ముప్పు రాకుండా తీర్చిదిద్దాలనేది హైడ్రా కీలక లక్ష్యం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వాటిని పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు హైడ్రా ప్రయత్నిస్తోందన్నారు. చెరువులు, నాలాలు, పార్కులతో పాటు రహదారుల ఆక్రమణలను నిర్మూలించేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందని అన్నారు.

## నిర్ణయం తీసుకోలేదు

**(1వపేజీ తరువాయి)** చేసిన చారిత్రక దౌర్భాగ్యానికి బీఆర్ఎస్ పార్టీ పాల్పడిందని ఆరోపించారు. ఫోన్లు ట్యాప్ అయిన వారి పేర్లు వెల్లడించాలని సిట్‌ను కోరుతున్నామన్నారు. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తున్నామని.. దీనిలో భాగమైన ప్రతి ఒక్కరు జైలుకు వెళ్తారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.తమలాంటి నాయకుల ఫోన్లతో పాటు రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద నేరమని.. ఈ వ్యవహారంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇదిలా ఉండగా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై మహేష్ కుమార్ గౌడ్ మరోసారి విమర్శలు చేశారు. కాళేశ్వరం పేరుతో కోట్లు నదుల్లో కలిపారని విమర్శించారు.

## వైసీపీ కీలకనేత సజ్జలపై క్రిమినల్ కేసు

**తాడేపల్లి-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో వైసిపి నేతలపైన, వారు చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో కేసులు నమోదవుతున్న పరిస్థితి ఉంది .తాజాగా వైసీపీ కీలక నాయకుడు, సజ్జల రామకృష్ణారెడ్డిపైన క్రిమినల్ కేసు నమోదయింది. తాడేపల్లి పోలీస్ స్టేషన్లో రాజ ధాని దళిత జేఏసీ నేత, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సజ్జల రామకృష్ణారెడ్డి పైన క్రిమినల్ కేసు రిజిస్టర్ చేశారు.

**రాజధాని మహిళలపై సజ్జల వ్యాఖ్యలపై ఫిర్యాదు**

రాజధాని మహిళలపైన జర్నలిస్టు కృష్ణంరాజు సభ్యసమాజం నివ్వెరపోయేలా తీవ్రమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. జర్నలిస్టు కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి రాజధాని మహిళల పైన మరోమారు అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో సజ్జల రామకృష్ణారెడ్డి పైన కంభంపాటి శిరీష ఫిర్యాదు చేశారు.

**సజ్జల వ్యాఖ్యలు బాధించాయన్న రాజధాని మహిళలు**

కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో తీవ్ర మనోవేదనకు గురయ్యామని, ఆ తర్వాత సజ్జలవ్యాఖ్యలు ఇంకా బాధించాయని రాజధాని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాల్సిన జగన్, భారతీరెడ్డి మురికి వ్యాఖ్యలు చేసేవారిని సమర్థించడం వెనుక ఉన్న అర్థమేంటని మహిళలు ప్రశ్నించారు. సజ్జల రామకృష్ణారెడ్డి, సాక్షి యాజమాన్యంపై తుళ్లూరులో మహిళారైతులు ఫిర్యాదు చేయగా, తాడేపల్లిలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శిరీష పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**సజ్జలపై క్రిమినల్ కేసులు**

దీంతో తాడేపల్లి పోలీసులు ఆయన పైన క్రిమినల్ కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల పైన పరిశీలన చేస్తున్నారు. ప్రస్తుతం సజ్జల రామకృష్ణారెడ్డి పైన క్రిమినల్ కేసు నమోదు చేసిన క్రమంలో ఆయనను విచారణకు రావాలని రెండు మూడు రోజుల్లో నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఇక విచారణ అనంతరం కీలక చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరాన్‌పై అమెరికా దాడులు

**(1వపేజీ తరువాయి)** తగ్గించడానికి దౌత్య మార్గాన్ని అనుసరించాలని సూచించాం. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించాలని నేను డిమాండ్ చేశాను.” అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. దాడులను ఖండించిన ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా దాడులను తీవ్రంగా ఖండించింది. శాంతియుత అణు ప్రదేశాలపై ఈ అమెరికా దాడి ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని ఆర్టికల్ 2, పేరా 4 ఉల్లం ఘన అంటూ ఇరాన్ పేర్కొంది. ఇది బలప్రయోగాన్ని నిషేధిస్తుంది. సభ్య దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడం గురించి మాట్లాడుతుంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాలని.. అంతర్జాతీయ సూత్రాలు, ప్రమాణాలను ఉల్లంఘించినందుకు అమెరికా బాధ్యత వహించాలని మేము డిమాండ్ చేస్తున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడి తర్వాత ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ నుంచి భారత ప్రధాని మోదీకి కాల్ వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడి మధ్య 45 నిమిషాల పాటు సంభాషణ జరిగింది. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులపై ఇరాన్ అధ్యక్షుడు ప్రధాని మోదీకి వివరంగా తెలిపారు. అనంతరం.. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో భారత్.. ఫ్రెండ్, భాగస్వామిగా పెజెష్కియాన్ అభివర్ణించియారు. ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యం కోసం భారత్ పిలుపునిచ్చినందుకు ఆయన ప్రధాన మంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

## మంటల్లో బెలూన్

**(1వపేజీ తరువాయి)** ఎయిర్ బెలూన్ కాలిపోతున్న దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. బ్రెజిల్‌లో గత ఆదివారం కూడా ఇలాంటి ప్రమాదం జరిగింది. ఆ ఘటనలో ఒక మహిళ చనిపోగా... 11 మంది గాయపడ్డారు.ఈ ఘటనపై శాంటా కేథరినా మిలిటరీ అగ్నిమాపక శాఖ లెఫ్టినెంట్ కర్నల్ జెవిర్ సిప్రియానో జూనియర్ మాట్లాడుతూ.. ప్రమాద సమయంలో పైలట్ అసాధారణ ధైర్యం కనబరిచారని చెప్పారు. బెలూన్ బాస్కెట్‌లో మంటలు మొదలయ్యాక, బెలూన్‌ను దిగువకు తీసుకొచ్చాడు.. భూమికి చేరువయ్యాక, పర్యటకులను తక్షణమే బాస్కెట్ నుంచి కిందకు దూకాలని అతడు ఆదేశించాడని తెలిపారు. కొందరు దూకలేకపోయారు. మంటలు తీవ్రమై బెలూన్ పూర్తిగా కూలిపోయిందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తూ 8 మంది మరణించగా, బాస్కెట్ నుంచి దూకిన 13 మంది ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. ఈ భయానక దృశ్యాలకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. కాగా,గతవారం కేదార్‌నాథ్‌కు వెళ్తోన్న హెలికాప్టర్ కూలి పైలట్ సహా ఏడుగురు చనిపోయిన విషయం తెలిసిందే.

మరోవైపు, శాంటా కేథరినా హాట్ ఎయిర్ బెలూన్ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది. పోలీస్ చీఫ్ ఉలిసెస్ గాబ్రియేల్ స్థానిక టీవీతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదం వెనుక వాతావరణ పరిస్థితులు కీలక పాత్ర వహించాయని తెలిపారు. ‘బెలూన్ ప్రారంభ సమయంలో అది స్థిరంగా లేకపోవడం వల్ల అనేక మంది పర్యాటకులు దాన్ని పట్టుకొని నిలబెట్టాల్సి వచ్చిందని చెప్పారు. బెలూన్ గాలిలోకి ఎగిరిన తర్వాత, వేగంగా వచ్చిన గాలులు దాన్ని తీవ్రంగా అటూ ఇటూ ఊపేయడంతో లోపల గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకున్నట్టు అనుమానిస్తున్నారు. ‘బెలూన్ నిర్మాణం ఫ్లేమ్-రిటార్డెంట్ అయినప్పటికీ మంటలు తీవ్రంగా వ్యాపించాయఅని గాబ్రియేల్ వివరించారు. ప్రమాదానికి ప్రతికూల వాతవరణమా లేదా మానవ తప్పిదమా? అనేది దర్యాప్తులో తేలుతుందని అన్నారు.

## నాన్ టాక్స్ రెవెన్యూపై దృష్టి పెట్టండి

**(1వపేజీ తరువాయి)** ఆయన వివరించారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో ప్రారంభించిన పథకాలను ఏ ఒక్కటి కూడా నిలిపివేయకుండానే, తమ ప్రభుత్వం అదనంగా రూ.33,600 కోట్ల విలువైన నూతన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టోల్ టాక్స్, ఎక్సైజ్ రాబడులలో తలెత్తిన లోటు వంటి ఆర్థిక సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొన్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి పథకం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కీలక ప్రజా పథకాలను నిరాటంకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పథకాలు రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి.

ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులలో కొన్ని శాఖలకు అధికంగా.. మరికొన్నింటికి తక్కువగా నిధులు అందుతున్నాయని, ఈ అసమతుల్యతను సరిచేయాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు నిధులు సమానంగా అందేలా, వాటి మధ్య వ్యయ అంతరాలను తగ్గించి, అన్నింటినీ ఒకే స్థాయిలోకి తీసుకురావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఇది వనరుల సమర్థవంతమైన వినియోగానికి, అన్ని రంగాల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంది.

## ఫ్లెక్సీలతో షో చేస్తే భయపడతామా?

**ఆగస్టు కల్లా ‘భూభారతి’ అర్జీలకు పరిష్కారం: మంత్రి పొంగులేటి**

**నకిరేకల్-నవభూమి:** మాజీ మంత్రి హరీశ్‌రావు ‘రప్పారప్పా‘ ఫ్లెక్సీలతో షో చేస్తే భయపడే వారు ఎవరూ లేరని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన పాపాలు బయటపడుతుండటంతో ఆ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్‌రావు రప్పా.రప్పా.. ఫ్లెక్సీలతో షో చేశారని ఎద్దేవా చేశారు. బనకచర్ల పాపం బీఆర్ఎసదేనని, ఆ ప్రాజెక్టుకు 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పొంగులేటి గుర్తు చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో నియోజకవర్గానికి చెందిన 3,500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆదివారం ఇంటి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి పలువురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పొంగులేటి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన పాపాలు బయటపడుతుండటంతో ఆ అంశాన్ని పక్కదారి పట్టించేలా బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్‌రావు రప్పా...రప్పా.. ఫ్లెక్సీలతో షో చేస్తే భయపడే వారెవరూ లేరన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేస్తే కమీషన్లు రావనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాళేశ్వరం కట్టారని పొంగులేటి ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ ప్రచారం ఆర్భాటంతో సరిపెట్టిన బీఆర్ఎస్ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. తల తాకట్టు పెట్టైనా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని పొంగులేటి పేర్కొన్నారు. తొలి విడతగా 4.50లక్షల ఇళ్లను మంజూరు చేశామని వచ్చే నాలుగేళ్లలో 16లక్షల మందికి ఇళ్లను నిర్మిస్తామన్నారు.

## ఆ సీనియర్ అధికారులను తొలగించండి.. విమాన ప్రమాదంపై ఎయిరిండియాకు డీజీసీఏ ఆదేశం



**న్యూఢిల్లీ-నవభూమి:** విమాన ప్రమాదం నేపథ్యంలో ఎయిరిండియాకు డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎయిరిండియాలో పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ అధికారులను తొలగించాలని ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వెంటనే వారిపై అంతర్గత క్రమశిక్షణ చర్యలు ప్రారంభించాలని ఆదేశించింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఇటీవల కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీజీసీఏ కొంతమంది అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలకు ఉపక్రమించింది. ఈ ముగ్గురు అధికారులు సిబ్బంది షెడ్యూల్, రోస్టర్ విధులు నిర్వహిస్తున్నట్టు సంబంధిత వర్గాల సమాచారం. ఉల్లంఘనలపై నోటీసులు ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్(ఎఫ్‌డీటీఎల్) ఉల్లంఘించినందుకు టాటా గ్రూపు యాజమాన్యంలోని ఎయిర్ ఇండియాకు డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు శనివారం సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మే 16, 17న ఎయిర్ ఇండియాకు చెందిన బెంగళూరు-లండన్ విమానాలను తనిఖీ చేసిన సందర్భంగా ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు వర్గాలు తెలిపాయి. ఈ తనిఖీలలో 10 గంటల పరిమితిని ఉల్లంఘించినట్లు గుర్తించామని షోకాజ్ నోటీసులో డీజీసీఏ పేర్కొంది.

## ట్రంప్ వైఖరి ప్రమాదకరం

పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో ఘన విందు ఇవ్వడం, దౌత్య ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురి చేసింది. ఇది కేవలం మైదానస్థాయి భేటీగా కాదు ఆసియాలో శక్తిసంబంధ సమీకరణాలను మారుస్తూ, పాక్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థకన్నా సైనికాధిపత్యమే పైచేయి అనే వాస్తవాన్ని మరోసారి ప్రపంచానికి గుర్తుచేసే చర్యగా మారింది. భారత్ పాక్ సంబంధాలపై, ఇరాన్‌ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై, అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా ద్వంద్వ వైఖరిపై ఈ సమావేశం తీవ్ర ప్రభావం చూపనుంది. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో ఎర్రతివాచీ పరిచి, ఘన విందు ఇచ్చిన తీరు అంతర్జాతీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఇది మామూలు ఆహ్వానం కాదన్న విషయాన్ని ఆ సందర్భంలోనే ట్రంప్ తీరూ స్పష్టంచేసింది. జీ7 సమ్మేళనాన్ని హడావుడిగా ముగించి, ప్రత్యేకంగా మునీర్ కోసం వాషింగ్టన్‌కు చేరుకోవడం తనంతట తానే చెప్పకున్నా ఎంతో అనేక అర్థాలను రేపుతోంది. ఈ భేటీకి ముందు భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణ కూడా ప్రత్యేక ప్రాధాన్యత పొందింది. ఆ కాలంలో భారత్-పాక్ ఘర్షణలు తారాస్థాయికి చేరిన వేళ, మోదీఎప్పటి నుంచో గట్టిగా చెప్పాలనుకున్న మాటనుసూటిగా ఉటంకించినట్లు విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. భారత్‌కు, పాక్‌కు మధ్య ఎటువంటి మూడోపక్ష జోక్యం అవసరం లేదన్నది మోదీ స్పష్టమైన అభిప్రాయం. ఇదే సమయంలో ట్రంప్ మాత్రం తానే ఈ అణ్వస్త్ర యుద్ధ భీషణను నిరోధించానంటూ పదే పదే చెప్పుకోవడం కొనసాగిస్తున్నారు. వాస్తవానికి అది ఒక ప్రమాదకరమైన దుష్ఫలితాల్ని చేకూర్చే చిచ్చుపెట్టే ధోరణిగా ముద్రపడుతోంది.

ఇక పహల్గాం దాడికి ప్రతిస్పందనగా భారత్ తీసుకున్న సింధుజలాల ఆంక్షలు, పాక్‌కి ఇచ్చిన చక్కని సందేశంగా నిలిచాయి. అంతేకాకుండా, పాక్ సైన్యం అనుకూలంగా వ్యవహరిస్తూ కాల్పుల విరమణ గురించి ట్రంప్ వ్యాఖ్యానించిన తీరు, అక్కడి మిలిటరీ వ్యవస్థకు లబ్ధిపొందేలా ఉండటం విచిత్రం. మునీర్ అయితే ఈ విరమణను తమ విజయం, తామే శాంతి నాయకులమన్నట్టు వివరించడం ద్వారా నోబెల్ శాంతి బహుమతి దాకా ఆశిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఓ ప్రయోగం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

ఇది చూసి భారత్‌లో కాంగ్రెస్ పార్టీ మాత్రం తీవ్రంగా స్పందించింది. ఉగ్రదాడులకు అభిప్రాయ పరంగా సహకరించిన వ్యక్తిని శ్వేతసౌధానికి ఆహ్వానించడం ఒక పెద్ద దౌత్య తప్పిదమని పేర్కొంటూ, ఇది భారత దౌత్య విధానానికి నెగటివ్‌గా మారుతుందన్న హెచ్చరికలు జారీ చేసింది. విదేశాంగశాఖ ఇచ్చిన వివరణను కూడా కాంగ్రెస్ పూర్తిగా తిరస్కరించింది.

ఇక దీనివల్ల మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌లో ప్రజల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాన్ని పక్కనపెట్టి, నేరుగా సైనికాధికారితో శ్వేతసౌధ సమావేశం జరపడం ద్వారా, నిజంగా ఆ దేశాన్ని పాలిస్తున్నది సైన్యమేనన్న వాదన మళ్లీ బలపడింది. గతంలో అయూబ్ ఖాన్, జియా ఉల్‌హక్, ముషార్రఫ్ లాంటి సైనిక పాలకులు శ్వేతసౌధాన్ని సందర్శించిన సందర్భాలు ఉన్నాయి కానీ వారు అప్పటికే ప్రభుత్వాధినేతలుగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమోదం లేని నియంతృత్వ స్థితిని అమెరికా ప్రమాణీకరిస్తోందా అన్నదే ప్రశ్న.

ఇక ఆసక్తికరమైన అంశం, మునీర్ నియామక ప్రక్రియ. ఇమ్రాన్‌ఖాన్‌పై ఉన్న వ్యతిరేకత, ఆయనను అడ్డుకోవాలనే ప్రయత్నాల్లో షరీఫ్ సోదరులు మునీర్‌ను సైన్యాధ్యక్షుడిగా నియమించడం, తర్వాత భారత్ %తీమ్ఖశ్రీఋఖ్‌శీతీ‌ఎ% దాడులతో అతడు హీరోగా మారి ఫీల్డ్‌మార్షల్ హోదాలో ప్రజల ముందు 'పాక్ రక్షకుడిగా' కనిపించడం గమనార్హం. అంతర్జాతీయంగా తలెత్తిన విపత్తులపై మునీర్ స్పందిస్తున్న తీరు, అతడిని ఒక సైనికాధికారిలోంచి వ్యూహాత్మక రాజనీతిజ్ఞుడిగా మార్చేస్తోంది.

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో, మునీర్ చేసిన హెచ్చరికలూ సంచలనంగా మారాయి. ఇస్లామిక్ దేశాలన్నీ ఒక్కటిగా నిలిచి ఇరాన్‌ను రక్షించాలన్న పిలుపు, అమెరికా దృష్టిలోని ప్రధాన వ్యతిరేక దేశాల వైపు పాకిస్థాన్ సానుభూతిని సూచిస్తోంది. దీనిపై ఇరాన్ కూడా ఊపిరి పీల్చింది. పాక్ భూ, గగనతలాలను ఉపయోగించి తమపై దాడి జరగదన్న ఆశాభావాన్ని ప్రకటించింది.

ఇక ట్రంప్ వైఖరి కూడా సందిగ్ధంగా ఉంది. యుద్ధం చేస్తామా, చేయమన్నా స్పష్టత ఇవ్వని ఆయనుమరోవైపు అమెరికా సైనిక సన్నాహాలు చేస్తూ, మునీర్‌తో సమావేశం కావడం ద్వారా పాక్ మద్దతుతో ఒక కొత్త వ్యూహానికి శ్రీకారం చుట్టుతున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. ఇది ఆసియాలో శక్తి సమీకరణాలను తిరగరాస్తుందా అన్నది కీలక ప్రశ్న.

ఈ మొత్తం పరిణామాల్లో ఒక స్పష్టమైన విషయం – శ్వేతసౌధ విందు ఒక ఊబిలో ఉన్న గణితాన్ని మార్చే శబ్దప్రతిధ్వనిగా మారే అవకాశం ఉంది. పాక్‌ను ఉపయోగించుకునే అమెరికా ప్రయత్నం, భారత్ దౌత్య వైఖరిని పరీక్షించే అవకాశం. ఒకవేళ ఇది పాకిస్థాన్ ఆధిపత్యాన్ని బలోపేతం చేస్తే, దాని పరిణామాలు దక్షిణాసియాలో శాంతికి సవాళ్లుగా మారే అవకాశముంది.

త్వరలో రిటైరుకావాల్సి ఉన్న మునీర్‌ను, ఇమ్రాన్‌ఖాన్ మీద అతడికి ఉన్న అమితమైన ద్వేషమే అర్హతగా షరీఫ్ సోదరులు సైన్యాధ్యక్షుడిని చేస్తే, పహల్గాం ఉగ్రఘాతుకానికి జవాబుగా భారత్ నిర్వహించిన ప్రతీకార దాడులతో అతడు ఏకంగా ఫీల్డ్‌మార్షల్ అయ్యాడు, పాకిస్థాన్ రక్షకుడుగా అవతరించి, ప్రపంచ వ్యవహారాలు చక్కబెడుతున్నాడు. ఒక గంటలో ముగియాల్సిన ట్రంప్-మునీర్ భేటీ రెండుగంటలు సాగిందట. తమపై అణుబాంబు వేస్తే, ఇజ్రాయెల్ మీద పాకిస్తాన్ అణుబాంబు వేస్తుందని వ్యాఖ్యానించిన ఇరాన్‌ను ఈ భేటీ నివ్వెరపరిచింది. ఇరాన్‌మీద ఇజ్రాయెల్ దాడులు ఆరంభించిన మరుక్షణంలోనే మునీర్ ఎంతో ఆగ్రహంగా, ఇస్లామిక్ దేశాలన్నీ ఒక్కటిగా నిలిచి ఇరాన్‌ను కాపాడుకోవాలనీ, లేదంటే ఇలా ఒక్కోదేశమూ నాశనమైపోతూనే ఉంటుందని హెచ్చరించారు. అటువంటి మునీర్ ఇప్పుడు ట్రంప్‌తో భేటీ అయిన నేపథ్యంలో, పాక్ భూ, గగనతలాలను వాడుకొని తమను దెబ్బతీసే ప్రయత్నం జరగదన్న ఆశాభావాన్ని ఇరాన్ వ్యక్తంచేస్తోంది. ఇరాన్‌తో యుద్ధం చేస్తానో చెయ్యనో చెప్పలేనని అంటూనే అమెరికా అధ్యక్షుడు యుద్ధానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### ప్రజల గాధలను పాటలుగా సంధించిన రచయిత

# ఎవరికి అందని సాహితీ శిఖరం..గూడ అంజయ్య



నలభై ఏళ్లుగా కవిగా, రచయితగా ఎన్నో కథలు, పాటలు రాసిన గూడ అంజయ్య కలకాలం నిలిచిపోయే పాటలు రాశాడు. వీటన్నింటికి తోడు సినిమాల్లో పాటలు రాసిన తర్వాత తెలుగు నేల నలుమూలలా ఆబాలగోపాలం అందరి నోళ్లలో నానుతున్నాడు. వృత్తిరీత్యా హైదరాబాద్‌లో ఫార్మసిస్ట్‌గా పనిచేశాడు. 1980 దశకంలో ఆయన రాసిన "ఊరు మనదిరా" పాట 16 భాషలలో అనువాదమయింది. గూడ అంజయ్య రాయడం గద్దర్ గాత్రం తోడై పాట సంచలనంగా మారింది. నటుడు దర్శకుడు నారాయణమూర్తి తన సినిమాలో కూడా ఈ పాటను పెట్టుకున్నారు.

పల్లెలో పుట్టి పెరిగారు కాబట్టే.. ఆ వాతావరణం.. అక్కడి పరిస్థితులే ఆయన పాటలకు, మూల ఆధారం, ప్రాణమయ్యాయి. పేదల కన్నీళ్లే ఆయన కలం లో సిరా అయ్యాయి. వారి గోసను ప్రపంచానికి చాటి చెప్పాయి. అందుకే ప్రజా కవుల్లో గూడ అంజయ్యది ప్రత్యేక స్థానం. ఆయన ఎవరికి అందని సాహితీ శిఖరం.

కుటుంబం విద్య రచయిత, గాయకుడిగా పరిచయం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని దండేపల్లి మండలం లింగాపురం గ్రామం . తల్లిదండ్రులు లక్ష్మయ్య, లక్ష్మమ్మలు ఆరుగురు సంతానంలో ఐదుగురు సోదరులు ఒక సోదరి ఉన్నారు. 1 నవంబర్ 1955 న గూడ అంజయ్య జన్మించారు చిన్నతనం నుండి అడవి, వాగు, ప్రకృతి ఒడిలో పెరిగిన గూడ అంజయ్య ప్రతి పాటలో ఆ నేపథ్యం కనిపిస్తుంది. ప్రైమరీ స్కూల్ వరకు స్వగ్రామంలో చదువుకొని, లక్షిద్దిపేటలో జూనియర్ కాలేజీ తర్వాత ఉన్నత విద్యా కోసం హైదరాబాద్ కు వచ్చారు.

బడికి పోతున్న సమయంలో దారినపోతున్న ఒక రైతును పలకరించగా,' ఊరిడిసి పోవన్నా.. ఉరిపెట్టుకోవన్నా... అన్న మాటలే తన తొలి పాట తో పాటల రచయిత జీవనం ప్రారంభించారు. తను కళ్లారా చూసిన కష్టాలకు, వాటిని అనుభవిస్తున్న వారి నోట వచ్చిన మాటల స్ఫూర్తిగా పాటలల్లడం తనకు బాల్యంలోనే అబ్బిన విద్య అని ""అసలేని వానల్ల ముసలెడ్లు కుట్టుకొని.. అనే ఆయన తొలిపాట పుట్టుకకు నేపథ్యం అదేనని అంజయ్య ప్రతి సభలోనే చెప్పేవాడు.

**తల్లి దండ్రుల వారసత్వం గానే పాటలు**

తన తల్లి లక్ష్మమ్మ వ్యవసాయ పనుల్లో కూలీలతో పనిచేస్తే తన తండ్రి లక్ష్మయ్య రాత్రి సమయాల్లో భాగవతాలు, శార్ధకాల పాటలు, ఎర్రగొ ల్లల,ఒగ్గు కథలు, భాగవతాలు, వీరాభిమన్యు కథలు చెప్పే వారిని వారి వారసత్వం ద్వారానే తన రచనలు



పాటలు ఉన్నాయని తన తొలి గురువు తండ్రి లక్ష్మయ్య అని చెప్పారు. చిరు ప్రాయమునాడే

బాధ కలిగిస్తే ముందుగా తానే ఏడుస్తారు. అందుకే ఆయన పాటలు ప్రజల గుండెలను అంతలా హత్తుకుంటాయి.

కేవలం ప్రజా సమస్యలే కాదు.. తెలంగాణ పోరాటంలోనూ రౌద్రంతో కూడిన పాటలు గూడ అంజయ్య కీలక పాత్ర పోషించాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో తొలి దశ ఉద్యమంలో అనేక ఆందోళనల్లో పాల్గొన్నారు. 1975లో ఎమర్జెన్సీ టైంలో తెలంగాణ నినాదంతో ముందుకెళ్లడంతో.. జైలు జీవితం కూడా గడపాల్సి వచ్చింది. అయినా ప్రజా ఉద్యమ బాటను వీడలేదు.

**మలిదశ ఉద్యమంలో ధూం**

**. ధాం. ఏర్పాటు**

మలిదశ ఉద్యమంలోనూ తనవంతు పాత్ర పోషించారు అంజయ్య. పాటలతో ఉద్యమానికి ప్రాణం పోశారు. రసమయి బాలకిషన్ తో కలిసి ధూం%శొ%ధాం.. ప్రారంభించి ఉద్యమానికి కొత్త శక్తినిచ్చారు. ""' అయ్యోనివా.. అవ్వోనివా అంటూ వలస పాలకులను ప్రశ్నిస్తూ.. ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా అంటూ యువతలో పోరాట స్ఫూర్తిని నింపారు. దళితులపై కొనసాగుతున్న వివక్షపైనా పోరాటం చేశారు అంజయ్య. చిన్న వయస్సులోనే జనం కష్టాలకు అక్షర రూపమిచ్చారు. అంటే అప్పటికే ఆయన సమాజాన్ని ఎంత లోతుగా అర్థం చేసుకున్నారో దీన్ని తెలుసుకోవచ్చు. ఆ రోజుల్లో ఊళ్లో వడ్డీ వ్యాపారుల అకృత్యాలకు బలైన ఓ పెద్దాయన చెప్పిన మాటలను%శొ% పాటగా మార్చి రచనారంగంలో తొలి అడుగేశారు అంజయ్య. ఏదో పాట రాయాలని రాసే వ్యక్తి కాదు గూడ అంజయ్య. పరిస్థితిని, సంఘటనను ముందుగా తాను ఫీల్ అయ్యి రాసే వ్యక్తి. జనం బాధను తన బాధగా భావించే సాహితీవేత్త అంజయ్య. ఆయన పాట సజీవమైనది. వారిపైన జరుగుతున్న దాడులను ప్రశ్నించారు.

అంజయ్య పాటలు మనసును హత్తుకోవడమే కాదు.. ఆలోచన రేకెత్తిస్తాయి. అందుకే.. జీవిత సత్యాలు తెలియకుంటే పాటలు రాయలేమంటారు అంజయ్య. అదిలా బాద్, కరీంనగర్ జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణం జరుగుతున్న సమయంలో ఈ పెత్తందార్ల పాలనలో పీడిత జనానికి విముక్తి లేదని, జన ఐక్యతతో ప్రజోద్యమాల ద్వారా శ్రామిక రాజ్యం స్థాపించడమే ఏకైక మార్గమని నమ్మి ఉద్యమ బాటలో పయనించాడు. ఉన్నత చదువులకోసం హైదరాబాద్ హాస్టల్‌కు మకాం మార్చిన అంజన్నకు ప్రపంచ ఉద్యమాల పరిచయం ఏర్పడింది. తనలాగే జనం కోసం పాకులాడే వారు హైదరాబాద్‌లో చాలామంది ఉన్నారని తెలుసుకున్న అంజయ్య వారందరిని కలుపుకున్నాడు. అరుణోదయ సాంస్కృతిక సంస్థను స్థాపించి జనంనోట విన్న పదాలనే పాటలుగా రాసి బాణీలు కట్టి తెలుగురాష్ట్రం మెత్తం తిరుగుతూ ప్రజల నుండి నేర్చుకుంటూ, ప్రజల ఆలోచనల్లో మార్పుకోసం తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాడు. తన ప్రతి పాట వెనుక కథ ఉంది, కథకు ప్రాణం ఉందని చెప్పేవారు.

మహాకవి శ్రీశ్రీతో అనేక సభల్లో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి, అరుణోదయ కళాసంస్థల ద్వారా తన గళాన్ని ప్రపంచానికి వినిపించారు. తెలంగాణ సాంస్కృతిక సంఘ నాయకుడిగాకూడా పనిచేశారు. పలు సినిమాల్లోనూ నటించారు. అవార్డుల కోసం ఏనాడు పాట రాయలేదని స్పష్టం చేశారు.

కేవలం పేదోడికోసమే తన పాటను అంకితం చేశానని ధైర్యంగా చెబుతారు. వచ్చిన అవార్డులతోనే సంతృప్తి చెందారు. జనంలోంచి వచ్చిన జానపదమే తన ప్రాణపాదమని నమ్మి చివరివరకు అదే మాటపై ఉన్నారు.

**అంజయ్య అందుకున్న అవార్డులు**

1988 రజనీ తెలుగు సాహితీ సమితి అవార్డు, 1986లో సాహిత్య రత్న బంధు, 2000 లో గండె పెండేరా బిరుదుతో సత్కారం, 2004లో నవ్య సాహిత్య పరిషత్ నుంచి డాక్టర్ మలయశ్రీ సాహితీ అవార్డు అంజయ్యను వరించాయి. 2015లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహితీ పురస్కారంతో సత్కరించింది. 2015లో సుద్దాల హన్మంతు-జానకమ్మ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు.

అనారోగ్యం తో మృతి

కొంతకాలంగా కామెర్లు, మూత్రపిండాల వ్యాధితో బాధపడిన ఆయన జూన్ 21, 2016 రంగారెడ్డి జిల్లా రాగన్నగూడలోని స్వగృహంలో ప్రాణాలు విడిచాడు.

**రచనలు నవలలు పాటలు**

1. పొలిమేర (నవల)
2. దళిత కథలు (కథా సంపుటి)

జనబాహుళ్యం పొందిన కొన్ని పాటలు

1.నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు
2. జర భద్రం కొడుకో కొడుకో కొమరన్న
3. ఊరు మనదిరా ఈ వాడ మనదిరా
4. అయ్యోనివా నువ్వు అవ్వోనివా తెలంగాణోనికి తోటి పాలోనివా?
5. రాజిగా ఓరి రాజిగా ఇగ ఎగబడుదాంరో ఎములాడ రాజన్న
6. లచ్చులో లచ్చన్న.. ఈ లుచ్చాగాళ్ళ రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే
7. అసలేటి వానల్లో ముసలెడ్లు గట్టుకుని
8. గజ్జలు గజ్జాలు రెండు గజ్జలో రాజన్న
9. తెలంగాణ గట్టుమీద సందమామయ్యో

**పొందిన అవార్డులు**

1988లో రజనీ తెలుగు సాహితీ సమితి నుంచి అవార్డు,
1988లో సాహిత్య రత్న బిరుదు,
2000లో గండెపెండేరా బిరుదు,
2004లో నవ్య సాహిత్య పరిషత్ నుంచి డాక్టర్ మలయశ్రీ సాహితీ అవార్డు, తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు - 2015 అవార్డు - హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం, 2 జూన్ 2015 అవార్డు వచ్చింది. గూడ అంజయ్య పాటలు ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రామికుల కోసం పేదల హక్కుల కోసం నిరంతరం రచనలు చేశారు. విప్లవ ఉద్యమాల పాటలు, ప్రత్యేక తెలంగాణ పోరాట పాటలు, దళిత చైతన్యం కోసం దళిత ఉద్యమాల పాటలు ఎన్నో రాశారు. గూడా అంజయ్య మొదటగా విజయవాడ ప్రాంతంలోని కంచికచర్ల గ్రామంలో కోటేశ్ అనే యువకుడ్ని దొంగతనం పేరు మీద కొట్టి చంపేసిన ఘటన తనను చలింప చేసిందని నాటినుండి దళిత ఉద్యమం వై పు పాటలు రాసానని చెప్పారు. తాను రాసిన పాటలను గద్దర్ గాత్రంతో పాడటం వల్ల ప్రజాధరణ పొందాయని చెప్పారు . మలిదశ తెలంగాణ ఉద్యమంలో తాను రాసిన పాటలను రసమయి బాలకృష్ణ పాడారని చెప్పారు. విప్లవ, సామాజిక, దళిత ఉద్యమాల పోరు బాటల్లో తనతోపాటు ప్రజాయుద్ధన ఒక గద్దర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ, వంగపండు ప్రసాదరావు, జయరాజు లాంటి చాలామంది కవులు రచయితలు వారి వారి బాణీల్లో ప్రజా చైతన్యం కోసం పాటుపడ్డారని తాను వారిలో ఒకడినని గూడా అంజయ్య చెప్పుకున్నారు


**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

# నవ్వు నాలుగు విధాలా ప్రయోజనం



నవ్వు మానవ జీవనంలో ఒక అద్భుతమైన భావప్రకటన మాత్రమే కాకుండా, శరీరానికి, మనస్సుకు, సమాజానికి, ఆధ్యాత్మిక దృక్పథానికి గణనీయమైన ప్రయోజనాలను అందించే సహజ సాధనంగా కూడా మారింది. ఇది ఆరోగ్యానికి ఔషధంగా, ఒత్తిడికి నివారణగా, సంబంధాలకు బంధనంగా, ఆధ్యాత్మిక శాంతికి మార్గంగా పనిచేస్తుంది. శాస్త్రీయ ఆధారాలు, గణాంకాల ప్రకారం, నవ్వు మానవ జీవనాన్ని శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మికంగా ప్రభావితం చేస్తుందనిపిస్తోంది. నవ్విన సమయంలో ముఖంలోని 15 నుంచి 20 కండరాలు కదిలి ముఖానికి స్వల్ప వ్యాయామం అందుతుందని ఎక్మన్, ఫ్రైసెన్ (1978) తెలియజేశారు. గుండె స్పందన రేటు తాత్కాలికంగా 10 నుంచి 20 శాతం పెరిగి రక్త ప్రసరణ మెరుగవడంతో శరీరానికి ఆక్సిజన్ సరఫరా గణనీయంగా పెరుగుతుంది. మిల్లర్ %డ% ఫ్రై (2009) విశ్లేషణ ప్రకారం నవ్వు ద్వారా డోపమీన్, సీరోటోనిన్ వంటి ఆనంద రసాయనాలు విడుదలవుతాయి. ఇవి నొప్పిని తగ్గించడంతోపాటు ఒత్తిడిని నియంత్రించే శక్తిని కలిగిస్తాయి. ఉదాహరణకు, 15 నిమిషాల హాస్య చిత్రం చూసినవారిలో ఈ రసాయనాల స్థాయిలు సగటున 27 శాతం పెరిగినట్టు బెర్క్ (1989) గుర్తించారు.

మాయో క్లినిక్ (2020) నివేదిక ప్రకారం నవ్వు రోగనిరోధక వ్యవస్థలోని టి-కణాలు, బి-కణాల



ఉత్పత్తిని పెంపొందించగలదు. హాస్య కార్యక్రమం చూసిన వారిలో రోగనిరోధక గ్లోబులిన్-ఎ స్థాయిలు 30 శాతం పెరిగినట్టు డిల్లన్ (1985) వెల్లడించారు. మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం (2005) అధ్యయనం ప్రకారం నవ్వుతో రక్తనాళాల విస్తరణ 22 శాతం మెరుగవడం గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుందని తెలిపారు. అయితే మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులపై నవ్వు ప్రభావం పరిమితంగా ఉండటం వల్ల, దీన్ని వైద్య చికిత్సలకు బదులుగా కాకుండా, అనుబంధంగా మాత్రమే పరిగణించాలి. ఆరోగ్యాన్ని సమగ్రంగా మెరుగుపరచాలంటే జీవనశైలి, ఆహారం, వ్యాయామం వంటి అంశాల సమన్వయం అవసరం. నవ్వు మానసిక ఒత్తిడిని, మనోవేదనను, ఆందోళనను తగ్గించడంలో కూడా విశేషమైన పాత్ర పోషిస్తుంది. ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలను 31 శాతం తగ్గించగలదని బెర్క్ మొదలైనవారు పేర్కొన్నారు. ఇది మనస్సును విశ్రాంతి చేయడమే కాక, సానుకూల దృక్పథాన్ని కలిగించడంలో సహాయపడుతుంది. నవ్వు చికిత్స అనేక ఆసుపత్రులు, మానసిక ఆరోగ్య కేంద్రాలలో అనుబంధ వైద్యంగా ఉపయోగించబడుతోంది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం (2011) నిర్వహించిన అధ్యయనంలో సమూహ హాస్య కార్యక్రమాలలో పాల్గొన్నవారిలో దిగులు,నిరాశ లక్షణాలు 18 శాతం తగ్గినట్లు వెల్లడించారు. నవ్వు సామాజిక పరస్పర చర్యలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని మానసిక శాస్త్ర జర్నల్ (2019) పేర్కొంది. అయితే తీవ్రమైన మానసిక సమస్యలకు ఇది పరిష్కారంగా ఉండదని, వైద్య సలహా, ఔషధం అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల నవ్వు మానసిక ఆరోగ్యానికి అనుబంధ మద్దతుగా మాత్రమే పరిగణించాలి. నవ్వు మానవ సంబంధాలను బలపరచడంలో కూడా కీలక పాత్ర వహిస్తుంది. ఇది వ్యక్తుల మధ్య ఉన్న శారీరక, భావోద్వేగ దూరాన్ని తగ్గిస్తూ, పరస్పర విశ్వాసాన్ని పెంచే సామాజిక బంధన సాధనంగా పనిచేస్తుందని ప్రోవైన్ (2000) వివరించారు. చిరునవ్వుతో పరిచయాలు స్నేహంగా మారుతాయి. సామాజిక కార్యక్రమాలలో నవ్వు సానుకూల భావోద్వేగాలను సగటున 25 శాతం పెంచేలా చేస్తుందని సామాజిక మానసిక శాస్త్ర జర్నల్ (2015) పేర్కొంది. 2018లో జరిగిన అధ్యయనం, కార్యాలయాల్లో హాస్యంతో కూడిన వాతావరణం పని సామర్థ్యాన్ని 15 శాతం పెంచుతుందని వెల్లడించింది. ద్వేషాన్ని కరిగించి సామాజిక సామరస్యాన్ని పెంపొందించే శక్తి నవ్వులో ఉండటం వలన యునెస్కో (2019) నివేదిక ప్రకారం హాస్య కార్యక్రమాలు సామాజిక ఐక్యతను 20 శాతం మెరుగుపరిచాయని పేర్కొన్నారు. అయితే నవ్వును ఉపయోగించే సందర్భానికి తగిన విధంగా ఉండాలి. సాంస్కృతిక పరిమితులు, భావోద్వేగాలపై అప్రమత్తంగా ఉండకపోతే నవ్వు అనుచితంగా మారి గాయపర్చే అవకాశముంది. ఎనిమిది వారాల నవ్వు యోగా సాధన వల్ల ఒత్తిడి తగ్గి, వ్యక్తులు తమ జీవితం పట్ల మరింత సంతృప్తిగా ఉండటం గమనించబడింది. నవ్వు అహంకారాన్ని తగ్గించి సానుకూల దృక్పథాన్ని పెంచుతుందని యోగ గురువులు పేర్కొంటున్నారు. ఓషో వంటి ఆధ్యాత్మిక నాయకులు నవ్వును ధ్యాన సాధనగా అభివృద్ధి చేసినట్లు చరిత్ర చెబుతోంది. ఈ ప్రయోజనాలు వ్యక్తిగత విశ్వాసం, సాంస్కృతిక నేపథ్యాలపై ఆధారపడినా, అనుభవపూర్వకంగా సమాజంలోని అనేకులు వాటిని గుర్తించటం జరిగింది. ఈ విధంగా నవ్వు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం, సామాజిక సంబంధాలను బలపరచడం, ఆధ్యాత్మిక శాంతిని అందించడం వంటి నాలుగు కోణాలలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. మాయో క్లినిక్, పబ్‌మెడ్, మానసిక శాస్త్ర జర్నల్ వంటి ప్రామాణిక వనరులు ఈ ప్రయోజనాలను ధృవీకరించాయి. అయితే నవ్వును సర్వరోగ నివారిణిగా చూడకూడదు. ఇది వైద్య చికిత్సలకు ప్రత్యామ్నాయంగా కాకుండా, సహాయకంగా ఉపయోగపడుతుంది. తీవ్రమైన శారీరక లేదా మానసిక సమస్యలకు వృత్తిపరమైన వైద్య సంరక్షణ తప్పనిసరి. నవ్వు ఖర్చులేని, అందరికీ అందుబాటులో ఉన్న అద్భుత సాధనం. ఇది వ్యక్తిగత ఆనందాన్ని మాత్రమే కాక, చుట్టూ ఉన్నవారికి కూడా సానుకూల శక్తిని ప్రసరింపజేస్తుంది. ప్రతి రోజు కొద్దిగా నవ్వడం ద్వారా జీవితం సానుకూలంగా మారుతుంది. నవ్వండి జీవితం కూడా మీతో కలిసి నవ్వుతుంది!

**అక్బర్-మహబూబాబాద్**

భక్తి

## విశ్వశాంతి మంత్రం



ప్రస్తుతం ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. దీనికి మతాలు, జాతులు మధ్య వైరాలు, సరిహద్దుల కోసం, ఆధిపత్యం కోసం పోరాటాలు... ఇలా ఎన్నో కారణాలు. ఈ యుద్ధ వాతావరణంలో అమాయకమైన ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. విశ్వశాంతికి భంగం కలిగిస్తున్న అనేక సమస్యలకు యోగా చక్కటి పరిష్కారాన్ని చూపిస్తుంది. 'మన కోసం, మన సమాజం కోసం యోగా' అనే నినాదంతో... జూన్ 21వ తేదీని '.అంతర్జాతీయ యోగా దినం'గా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. జీవితానికి శాంతిని, ఆరోగ్యాన్ని, శ్రేయస్సును అందించే ప్రక్రియ యోగా. సహజయోగ ధ్యాన ఆవిష్కర్త శ్రీమాతాజీ నిర్మలాదేవి విశ్వశాంతి స్థాపన ధ్యేయంగా పలు దేశాల్లో పర్యటించినప్పుడు ఇచ్చిన సందేశాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుందాం. ఆ కలయికే యోగా... ఈ రోజుల్లో చాలామంది యోగ అంటే కేవలం ఆసనాలు, సూర్యనమస్కారాలు అనుకుంటున్నారు. నిజానికి ఆ పదానికి అర్థం చాలా విస్తృతమయినది, ఎంతో సూక్ష్మమైనది. సంస్కృత భాషలో 'యోగ' అనే పదానికి 'కలయిక' అనే అర్థం ఉంది. ప్రతి మానవునిలో అంతర్గతంగా ఉండే భగవంతుని శక్తి జాగృతం చెంది, మన చుట్టూ సర్వవ్యాపితమై ఉన్నభగవంతుని శక్తితో కలయిక చెందడాన్నే 'యోగ' అని పిలుస్తారు..

వేదికల మీదకు ఎక్కి... 'శాంతి, శాంతి' అని గొంతెత్తి అరచినంతమాత్రాన ప్రపంచంలో శాంతి స్థాపన చేయలేం. మనిషిలోనే ప్రశాంతత లేనప్పుడు శాంతి సాధన కోసం చర్చలు జరపడం వల్ల ఫలితం ఏముంటుంది? ఒక వేళ శాంతికోసం చర్చలు జరిపినా, ఒప్పందం చేసుకున్నా... ఏదో ఒక రూపంలో మళ్ళీ అశాంతి మొదలవుతుంది. మనలోని ఆత్మ ద్వారా శాంతి వ్యక్తం కావాలి. ముందుగా శాంతి అనేది మనలో ఉండాలి. మనం మానసిక ప్రశాంతతతో ఉండాలి. మనలో అశాంతి ఉన్నప్పుడు, అహంకారంతో మన కళ్ళు మూసుకుపోయినప్పుడు 'నేనెంతో ప్రశాంతంగా ఉన్నాను' అని భావిస్తే... అది కేవలం భ్రమ. శాంతి కోసం యుద్ధాలు చేయనవసరం లేదు. దాన్ని ఆత్మ ద్వారా అనుభూతి చెందాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ సోమవారం 23 । జూన్ । 2025



## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. సమగ్ర ఆడిట్ కోసం సరికొత్త విధానం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తర్వాత విమానయానరంగంలో కీలకమైన మార్పులు చేసేందుకు డీజీసీఏ సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం సమగ్రమైన ప్రత్యేక ఆడిట్ కోసం సరికొత్త వ్యవస్థను ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నది. దాంతో వ్యవస్థాగత బలహీనతలను చురుగ్గా గుర్తించడం సాధ్యం కానున్నది. ఈ ఆడిట్స్ అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రమాణాలు సరిగ్గా పాటిస్తున్నాయా? లేదా? తేలనున్నది. అలాగే, భారతదేశ జాతీయ విమానయాన నిబంధనలు సైతం ఖచ్చితంగా పాటించే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా..

ఎయిర్ ఇండియా డివిజనల్ వైస్ ప్రెసిడెంట్‌తో సహా తన ముగ్గురు అధికారులను సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టరింగ్‌కు సంబంధించిన అన్ని రోల్స్ నుంచి, బాధ్యతల నుంచి తొలగించాలని డీజీసీఏ ఆదేశించిన విషయం తెలిసిందే. లైసెన్సింగ్, సౌకర్యం, ఆవిష్కరణ అవసరాల్లో లోపాలు ఉన్నప్పటికీ విమాన సిబ్బంది షెడ్యూలింగ్, ఆపరేషన్‌లో ఎయిర్ ఇండియా పదేపదే నిర్లక్ష్యం వహించిందని డీజీసీఏ ఉత్తర్వుల్లో పేర్కొంది.



## చాట్‌జీపీటీ యూజర్ల మెదడు స్కానింగ్ -షాక్‌కు గురిచేసిన ఫలితాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** చాట్‌జీపీటీని ఎక్కువగా వాడుతున్నారా? అయితే ఇది మీ మెదడుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎమ్ఐటీ)కి చెందిన శాస్త్రవేత్తలు ఇటీవల చాట్‌జీపీటీ యూజర్లపై ఒక విశేష అధ్యయనం చేపట్టారు. ఈ అధ్యయనంలో భాగంగా వందలాది మంది యూజర్ల మెదళ్లను స్కాన్ చేయగా, ఆలోచనా సామర్థ్యం, ఏకాగ్రత, విమర్శనాత్మక ఆలోచనల విషయంలో తారతమ్యాలు బయటపడ్డాయి. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల మానవ మెదడులోని కొన్ని కీలక పనితీరుల్లో క్షీణత వచ్చిందని తేలింది. 39 ఏళ్ల మధ్య వయసున్న 54 మంది వలంటీర్లు పాల్గొన్నారు. వారిని మూడు బృందాలుగా విభజించి నాలుగు నెలలపాటు పరిశీలించారు. మొదటి బృందం వ్యాసాలు రాయడానికి చాట్‌జీపీటీ ఉపయోగించింది. రెండో బృందం గూగుల్ సాయం తీసుకుంది. మూడవ బృందం ఏదైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేకుండా స్వయంగా రచనలు చేసింది. ప్రతి నెలా ఒక్క వ్యాసాన్ని రాయాల్సిందిగా సూచించారు. చివరి నెలలో కొన్ని మార్పులు చేశారు %-% చాట్‌జీపీటీ వాడుతున్నవారు దానిని ఆపి స్వయంగా రాయగా, కొన్ని మంది కొత్తగా దానిని వాడటం ప్రారంభించారు. వ్యాసాల అనంతరం వారందరి మెదడు కార్యకలాపాలను ఈఈజీ (ఎలక్ట్రోఎన్సెఫలోగ్రామ్) పరికరంతో పరిశీలించారు. ఈఈజీ ద్వారా వచ్చిన డేటాలో ఒక విషయం స్పష్టమైంది - చాట్‌జీపీటీ వాడినవారిలో మెదడులోని ఆల్ఫా, బీటా నెట్‌వర్కుల పనితీరు తగ్గిపోయింది. వీటివల్ల ఆలోచనా సామర్థ్యం, ఏకాగ్రత తగ్గినట్లు గుర్తించారు. విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణ సామర్థ్యాల్లో క్షీణత ఏర్పడినట్లు తేలింది. అంతేకాదు, ప్రతి వ్యాసం రాసిన తర్వాత వారు మరింత సోమరితనాన్ని ప్రదర్శించారని పరిశోధకులు తెలిపారు. గూగుల్ వాడినవారిలో తేడా తక్కువగా ఉండగా, ఏఐ వాడకపోయినవారిలో మెదడు మరింత చురుకుగా పనిచేసిందని తేలింది. గతంలో కూడా ఈ రకమైన హెచ్చరికలు వెలువడ్డాయి. కార్నెగీ మెల్లన్, మైక్రోసాఫ్ట్ సంయుక్తంగా నిర్వహించిన పరిశోధనలో కూడా చాట్‌బాట్‌ల వాడకంతో విమర్శనాత్మక ఆలోచన తగ్గుతుందని తేలింది. ది గార్డియన్, వాల్‌స్ట్రీట్ జర్నల్ వంటి పత్రికలలో కూడా ఇదే తరహా అంశాలు వెలుగుచూశాయి. కొంతమంది జర్నలిస్టులు తాము ఆలోచించే శక్తిని కోల్పోతున్నామంటూ స్వయంగా అంగీకరించారని ప్రచురితమైంది. మరొక ఆసక్తికరమైన అంశం ఎక్కువగా చాట్‌జీపీటీ వాడే యూజర్లు దానికి బానిసలుగా మారుతున్నట్టు సూచనలున్నాయి. ఫ్యూచరిజం సంస్థ చేసిన అధ్యయనంలో చాట్‌బాట్‌ను వాడకపోతే ఆ వ్యక్తులు విత్‌డ్రావల్ లక్షణాలతో బాధపడుతున్నారని తేలింది. నిద్రలేమి, చిరాకు, నిరాశ, మూడ్ స్వింగ్‌లు, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు వారి పరిపూర్ణతను ప్రభావితం చేస్తున్నట్లు చెప్పబడింది. ఇవేవీ ఊహాజనితం కాదు. కొంతమంది యూజర్లు చాట్‌బాట్ సూచనలతో సైకియాట్రిక్ మందులు కూడా తీసుకోవడం మానేశారని కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇది ఏఐ వాడకంపై మానసికంగా ఎంతగా ఆధారపడిపోతున్నామో చెప్పే ఉదాహరణ. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ కొన్ని విభాగాల్లో పనిని వేగవంతం చేస్తున్నా, దీని వినియోగంపై నియంత్రణ లేకపోతే అది మానసిక, మెదడు స్థాయిలో విపరీతమైన ప్రభావాలు చూపుతోందన్నది తాజా పరిశోధనల సందేశం. టెక్నాలజీ అనేది అవసరమైనంత మేరకు వాడితే మంచిదే కానీ, దానికి బానిసలుగా మారితే దానివల్ల కలిగే నష్టం అంతులేనిది. అందుకే నిపుణులు ప్రభుత్వాలు తక్షణం జోక్యం చేసుకుని ఏఐ వినియోగంపై నియంత్రణ విధించాలని సూచిస్తున్నారు. నియంత్రణలేని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్ తరాలకు హానికరమవుతుందనే హెచ్చరికలను ఈ అధ్యయనం మరోసారి గుర్తుచేస్తోంది.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు.. రియాద్‌కు దారి మళ్లింపు

**న్యూఢిల్లీ-నవభూమి:** బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీ కి బయిలుదేరిన ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దాంతో విమానాన్ని రియాద్ కు దారి మళ్లించారు. రియాద్ విమానాశ్రయంలో దిగిన అనంతరం ప్రయాణికులను సేఫ్‌గా బయటికి తీసుకెళ్లారు. ఎయిర్‌పోర్టు భద్రతా సిబ్బంది తనిఖీ చేసి బాంబు లేదని తేల్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. -114 నెంబర్ గల ఎయిరిండియా విమానం శనివారం రాత్రి 8.26 గంటలకు బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. ఆ తర్వాత విమానంలో బాంబు పెట్టినట్లు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ విమానాన్ని అత్యవసరంగా రియాద్‌కు దారి మళ్లించారు. రియాద్ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కాగానే ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకెళ్లారు. విమానంలో బాంబు కోసం భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. కానీ అందులో ఎలాంటి బాంబు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులకు రియాద్‌లోని ఓ హోటల్‌లో వసతి ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం విమానం రియాద్‌లోని కింగ్ ఖాలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉంది.

## బీజాపూర్‌లో మావోయిస్టుల దుశ్చర్య.. మాజీ మావోయిస్టుతోసహా మరొకరి హత్య

**న్యూఢిల్లీ-నవభూమి:** కొత్తగూడెం ప్రగతి మైదాన్, జూన్ 22: లొంగిపోయిన మావోయిస్టుతో పాటు మరొక గ్రామస్తుడిని నక్సలైట్లు హత్య చేసిన ఘటన బీజాపూర్ జిల్లాలో ఆదివారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలో సెండ్రబోర్, యమపూర్ గ్రామాలకు చెందిన సమ్మయ్య, వేకో దేవాలను శనివారం రాత్రి సాయుధంగా వచ్చిన మావోయిస్టులు అపహరించారు. వారిద్దరిని పోలీస్ ఇన్ ఫార్మర్ నేపంతో మావోయిస్టులు ప్రజా కోర్టు నిర్వహించి దారుణంగా హత్య చేశారు. సమ్మయ్య మాజీ మావోయిస్టు పార్టీ సభ్యుడు. ఇతడు ఇటీవలే జర జీవన స్రవంతిలో కలిసేందుకు వచ్చి బీజాపూర్ పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయాడు. సమ్మయ్య, దేవాలు మావోయిస్టు పార్టీకి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తున్నారని విపత్తు తోటి వీరిద్దరిని నక్సలైట్లు హత్య చేసినట్లు తెలుస్తోంది.

# ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన ఇద్దరి అరెస్ట్



**కాశ్మీర్‌లోని నవభూమి:** జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం బైసరన్ లోయలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థకీలక పురోగతి సాధించింది. ఈ దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులు పాకిస్థాన్ పౌరులే అని, వారు నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు చెందినవారేనని ఎన్ఐఏ నిర్ధారించింది. ఈ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దర్ని తాజాగా అరెస్ట్ చేసినట్టు తెలిపంది.

పహల్గామ్‌కు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్ (బట్కోట్), బషీర్ అహ్మద్ జోథర్ (హిల్ పార్క్) ఉగ్రవాదులకు ఆశ్రయం, ఆహారం, సాయుధ వసతులు కల్పించినట్టు విచారణలో వెల్లడైంది. 'హిల్ పార్క్ ప్రాంతంలోలో దాడికి ముందు ముగ్గురు లష్కరే తొయిబా ఉగ్రవాదులకు ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం ఇచ్చారు' అని తెలిపింది. అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 19 కింద ఈ ఇద్దరిని అరెస్టు చేశారు.

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా రద్దు చేసింది. దీనికి ప్రతిగా పాక్ కూడా సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. అనంతరం భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. అలాగే, జమ్మూ కశ్మీర్ నుంచి పాకిస్థాన్‌కు పారిపోయి.. అక్కడి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహిస్తోన్న ఇద్దరు ఆస్తులను కోర్టు ఆదేశాలతో పోలీసులు సీజ్ చేశారు. 2003లో మహమ్మద్ షఫీ బారా, జీ హెచ్ ముస్తాఫాలు హంద్వారాలో ఉగ్రవాద చర్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో వారి ఆస్తులను సీజ్ చేస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. జమ్మూ కశ్మీర్‌తో పాటు పాక్ సరిహద్దు ప్రాంతంలో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న వీమహమ్మద్ షఫీ బారా, జీ హెచ్ ముస్తాఫాలుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిద్దరిపై చాలా సంవత్సరాలుగా కోర్టులో విచారణ జరుగుతోంది. జూన్ 20న కోర్టు తీర్పును వెలువరించింది. వారి ఆస్తులను సీజ్ చేయాలని జమ్మూ కశ్మీర్ పోలీసులను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు షఫీ బారా, ముస్తాఫాల ఆస్తులను సీజ్ చేశారు. వీరు చాలా కాలంగా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతలు సృష్టించేందుకు ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఆ ప్రాంతంలో ఉగ్రవాద చర్యల్లో వీరిద్దరి ప్రమేయం ఉందని కూడా చెబుతున్నారు.

ఇదిలా ఉండగా ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు. ఈ దాడికి తామే బాధ్యులమని లష్కరే తొయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించింది. దీంతో ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భారత్ భావించింది. దౌత్యపరమైన ఆంక్షలతో పాటు ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. అయితే భారత్ వాటిని తిప్పికొట్టింది. భారత సైన్యం పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై దాడులు చేయడంతో పాక్ వెనక్కి తగ్గింది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం మే 10 జరగడంతో ఉద్రిక్తతలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి.

## మహిళలు ఒంటరిగా ఇండియాకు వెళ్లొద్దు.. అమెరికా షాకింగ్ హెచ్చరిక



**వాషింగ్టన్-నవభూమి:** భారత్ వెళ్లే తన పౌరులకు ముఖ్యంగా మహిళలకు అమెరికా ఆకస్మాత్తుగా జారీచేసిన ట్రావెల్ అడ్వైజరీ విస్మయానికి గురిచేస్తోంది. భారత్ వెళ్లే అమెరికన్లు మరిన్ని ఎక్కువ జాగ్రత్తలు పాటించాలని అమెరికా విదేశాంగ శాఖ లెవెల్-2 ట్రావెల్ వార్నింగ్ జారీ చేసింది. జూన్ 16న జారీచేసిన ఈ హెచ్చరిక ప్రకారం.. భారత్‌లో అత్యాచారాలు, ఉగ్రదాడులు పెరుగుతున్నాయని పేర్కొంది. మహిళలు ఒంటరిగా ఆ దేశంలో పర్యటించొద్దని సూచించడం గమనార్హం. 'భారతదేశంలో వేగంగా పెరుగుతున్న నేరాల్లో అత్యాచారాలు ఒకటి. పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లు, రవాణా కేంద్రాలు, ప్రభుత్వ భవనాలపై హింసాత్మక నేరాలు, ఉగ్రవాద దాడులు జరుగుతాయి' అని తెలిపింది. భారత్ విషయంలో అమెరికా వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందనడానికి ఇదే నిదర్శనం. ఇటీవల పాకిస్థాన్‌తో స్నేహానికి డొనాల్డ్ ట్రంప్ తహతహలాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ పౌరులకు అత్యవసర సేవలు అందించే సామర్థ్యం అమెరికా ప్రభుత్వానికి పరిమితంగా ఉందని తెలిపింది. ముఖ్యంగా తూర్పు మహారాష్ట్ర, ఉత్తర తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలు ఎక్కువ ప్రమాదంలో ఉన్నట్టు పేర్కొంది. ఈ కారణంగా భారతదేశంలో పనిచేస్తున్న అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రాంతాలకు ప్రయాణించాలంటే ప్రత్యేక అనుమతి తీసుకోవాలని సూచించింది. ఈ ట్రావెల్ అడ్వైజరీలో కొన్ని భారతీయ చట్టాలను కూడా స్పష్టం చేసింది: "శాటిలైట్ ఫోన్‌లు లేదా జీపీఎస్ పరికరాలు కలిగి ఉండటం భారతదేశంలో నిషేధం.. అలా చేస్తే 200,000 డాలర్లకు వరకు జరిమానా లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించొచ్చు. .మహిళలు ఒంటరిగా ప్రయాణించవద్దు" అని ప్రత్యేక సూచనలు చేశారు. అడ్వైజరీలో అత్యంత అప్రమత్తత అవసరమైన ప్రాంతాలు జమ్మూ కశ్మీర్, భారత-పాకిస్థాన్ సరిహద్దు, తూర్పు, మధ్య భారతదేశం (ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు) అని వివరించారు. అమెరికా ఉద్యోగులు రాష్ట్రాల రాజధానులను మినహాయించి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రత్యేక అనుమతి అవసరమని తెలిపింది. బిహార్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మేఘాలయ, తూర్పు మహారాష్ట్ర, తూర్పు మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో ప్రయాణానికి ముందుగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. కాగా, కెనడా పర్యటనకు ప్రధాని మోదీ వెళ్లేలోపు ట్రంప్ అమెరికాకు చెక్కేయడం వంటి పరిణామాలు ఏదో జరుగుతుందనే అనుమానాలకు తావిస్తోంది. భారత్-నేపాల్ భూ మార్గంలో ప్రయాణం వద్దు

భూమి మార్గం నుంచి భారత-నేపాల్ సరిహద్దు దాటడం వల్ల ఇమ్మిగ్రేషన్ సమస్యలు, డిటెన్షన్, జరిమానాలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున నివారించాల్సిందిగా సూచించారు. మణిపూర్, అసోం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. అక్కడ భద్రతా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయని హెచ్చరిక జారీ చేశారు. కాగా, భారత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగానే ఈ ట్రావెల్ అడ్వైజరీ ఉంది. అంతర్జాతీయ దృష్టిలో భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు సురక్షితం కాదు అనే ధోరణిలో అమెరికా అడ్వైజరీ ఉంది. అంతేకాదు, పాకిస్థాన్ సైన్యాధిపతికి స్వయంగా వైట్‌హౌస్‌లో లంచ్‌కు ట్రంప్ ఆహ్వానించారు.

అమెరికాతో సైనిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా అసిమ్ మునీర్ ఆ దేశంలో ఐదు రోజుల పర్యటించారు. భారత్ మిత్రదేశం అంటూనే పాక్ కూడా తమకు స్నేహితుడే అంటూ అమెరికా సన్నాయి నొక్కులు నొక్కుతుంది. ఈ నేపథ్యంలో భారత్ విషయంలో అమెరికా ఇంకెలాంటి నిర్ణయాలు తీసుకుంటోందో కాలమే నిర్ణయిస్తుంది.

## ఎవ్వరికీ తెలియని 'సీక్రెట్ గార్డుల' రక్షణలో ఖమేనీ.. ఆ ముగ్గురితోనే మంతనాలు



**ఇరాన్- నవభూమి:** ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రమవుతున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని రహస్య ప్రదేశానికి తరలించారు. ఆయనకు రక్షణగా సీక్రెట్ గార్డ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సీక్రెట్ యూనిట్ ఉందని.. ఇరాన్ మిలిటరీకి క్కూడా తెలియ౦కపోవడ౦ం గమనార్హం. మరోవైపు, ఖమేనీకి వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు సమాచారం. దాదాపు నెల రోజులు జరిగే ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయమని ఖమేనీ ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురులో ఖమేనీ కుమారుడి పేరు లేదు.

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యలో వచ్చి ఇరాన్‌పై అణుస్థావరాలపై అమెరికా దాడిలు చేసింది. దీంతో యుద్ధం తీవ్రత మరింత పెరిగింది. ఇప్పటికే ఇజ్రాయెల్ దాడుల్లో బంకర్లలో ఆశ్రయం పొందుతున్న కమాండర్లు చనిపోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అత్యంత రహస్యమైన ప్రదేశానికి తరలించినట్లు సమాచారం. ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎటువంటి సిగ్నల్స్ రాకుండా అన్ని ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను నిలిపివేశారు. అయితే ఖమేనీకి ఏదైనా జరిగితే ఆయన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ పేర్కొంది. ఆయనకు అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చిస్తున్నారు.

ఇదిలా ఉండగా, ఇరాన్ సుప్రీం లీడర్ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం ఓ ప్రచురించింది. అయితే సుప్రీం లీడర్ సూచించిన పేర్లను ఇరాన్‌లోని మతాధికారులు పరిశీలిస్తారు. ఆ తరువాత కొన్ని పేర్లను ఎంపిక చేస్తారు. యుద్ధంలో ఖమేనీకి ఏదైనా ప్రమాదం జరిగితే, ఆయన సూచించిన వారిలో ఒకరిని ఎన్నుకోవడానికి చర్యలు తీసుకుంటారు. అయితే తాను సూచించిన పేర్ల నుంచి ఒకరిని త్వరగా ఎంపిక చేయాలని ఖమేనీ ఈ ప్రక్రియ నిర్వహించే నిపుణుల బృందాన్ని ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఇరాన్ సుప్రీం లీడర్‌కు చాలా అధికారాలు ఉంటాయి. ఆయన ఇరాన్ సాయుధ దళాలకు కమాండర్ ఇన్ చీఫ్‌గా, న్యాయ వ్యవస్థ, శాసనసభ, కార్యనిర్వాహక శాఖకు అధిపతిగా వ్యవహరిస్తారు. అయితే, ఈ పదవికి ఖమేనీ కుమారుడు మోజ్తాబా ఖమేనీని ఎంపికి చేస్తారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ తాజాగా ఖమేనీ ఎంపిక చేసిన పేర్లలో మోజ్తాబా పేరు లేదు. కాగా, ఖమేనీ.. సుప్రీం లీడర్‌తో పాటు ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో చనిపోయిన మిలిటరీ కమాండర్లను ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయేల్ జూన్ 13న దాడులు ప్రారంభించింది. ఖమేనీ ఇంటితో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే ప్రాంతంలోనూ వైమానికి దాడులు చేసింది. అయితే మొదటి ఖమేనీని అంతమొందించాలనుకున్న ఇజ్రాయెల్.. అయితే అణుశుద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా నిపివేసేందుకు ఇరాన్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలని టెల్ అవీవ్ భావించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ అణు, సైనిక కేంద్రాలపై దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ కీలక అణు శాస్త్రవేత్తలు, సైనికాధికారులు, అణు ప్రాజెక్టు నిపుణులు హతమయ్యారు. ఇరాన్‌లోని ఐక్యరాజ్యసమితి రాయబారి ప్రకారం, ఈ దాడుల్లో 78 మంది మరణించారని, 320 మందికి పైగా గాయపడినట్లు చెప్పారు.

## 30 ఏళ్ల క్రితం రైతు వద్ద రూ.500 లంచం



'**న్యూఢిల్లీ-నవభూమి:** కొన్నిసార్లు న్యాయం జరగటం లేటు కావచ్చు... కానీ జరగటం మాత్రం పక్కా' ఇది డైలాగ్ మాత్రమే నిజ జీవిత సత్యం అని చెప్పే ఘటన ఒకటి తాజాగా చోటు చేసుకుంది. 30 ఏళ్ల క్రితం ఓ ప్రభుత్వ అధికారి.. రైతు వద్ద రూ.500 లంచం తీసుకున్నాడు. ఆ సమయంలో లోకాయుక్త అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అప్పటి నుంచి ఈ కేసు నడుస్తుండగా.. సుప్రీంకోర్టు వరకు చేరింది. చివరికి 30 ఏళ్ల తర్వాత అతడిని దోషిగా తేల్చిన కోర్టు.. శిక్ష విధించింది. అయితే అప్పటికే ఆ ఉద్యోగి.. పదవీ విరమణ చేయగా.. పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఈ సంఘటనలో హైకోర్టు నిర్దోషిగా తేల్చినా.. చివరికి సుప్రీంకోర్టులో మాత్రం దోషిగా నిరూపణ అయింది. దీంతో ఆ రైతు.. ఆలస్యంగా అయినా న్యాయం జరిగిందని ఊపిరిపీల్చుకున్నాడు. కర్ణాటకలోని కొడలికి చెందిన లక్ష్మణ్ రుక్కన్న కటంబలే అనే రైతు.. 1995లో తన తమ్ముడితో కలిసి తమ పొలాన్ని పంచుకున్నారు. అయితే పంపకాల్లో వచ్చిన పొలాలను ఎవరి పేరు మీద వాళ్ళు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి గ్రామ అకౌంటెంట్ నగేష్ వద్దకు వెళ్లారు. కానీ ఆ పొలాన్ని వారి పేర్ల మీదకు బదిలీ చేయడానికి లంచం ఇవ్వాలని నగేష్ వారిని డిమాండ్ చేశాడు. అతనికి లంచం ఇవ్వడానికి అంగీకరించని రైతు లక్ష్మణ్ రుక్కన్న కటంబలే.. నేరుగా వెళ్లి లోకాయుక్త అధికారులను ఆశ్రయించి.. జరిగిన విషయం మొత్తం చెప్పి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే నగేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు లోకాయుక్త అధికారులు.. లక్ష్మణ్ చేతుల మీదుగా రూ.500 లంచం ఇప్పిస్తూ పట్టుకున్నారు. అయితే ఈ కేసులో సుదీర్ఘ పోరాటం తర్వాత 2006లో బెళగావి స్పెషల్ కోర్టు నగేష్‌ను దోషిగా తేల్చింది. అతనికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించింది. అయితే.. ఈ తీర్పును సవాలు చేస్తూ నగేష్ కర్ణాటక హైకోర్టు ను ఆశ్రయించాడు. ఆ తర్వాత 2012లో కర్ణాటక హైకోర్టు అతడిని నిర్దోషిగా తేలుస్తూ సంచలన తీర్పునిచ్చింది. అయినప్పటికీ వెనక్కి తగ్గని లోకాయుక్త అధికారులు.. కర్ణాటక హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దాదాపు 13 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత.. ఈ ఏడాది ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టు ఈ కేసులో సంచలన తీర్పును వెలువరించింది. కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసిన సుప్రీంకోర్టు.. బెళగావి స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. నగేష్ దోషి అని తేల్చింది. సుప్రీంకోర్టు తీర్పుతో నగేష్‌పై పోలీసులు అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 30 ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత రైతు లక్ష్మణ్ రుక్కన్న కటంబలేకు న్యాయం జరిగినట్లయింది. అయితే ఇప్పుడు నగేష్ రిటైర్ కాగా.. పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## ఆసనాలు వేసిన శునకం.. 'చిమ్‌టూ' వీడియో చూశారా.. అద్భుతం!



**న్యూఢిల్లీ-నవభూమి:** శునకాలు విశ్వాసానికి మారుపేరు అని చెబుతారు. పెట్‌లుగా చాలా ఇళ్లలో కుక్కలను పెంచుకుంటున్నారు. అవి ప్రదర్శించే క్యూట్ హావభావాలు, చేసే అల్లరికి మురిసిపోతుంటారు. వాటిని వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటారు. అయితే ఇప్పుడు అలాంటి ఓ కుక్క క్యూట్ వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. వేల సంఖ్యలో షేర్లు, లైకులతో నెటిజన్లు ఈ శునకాన్ని ఆకాశానికెత్తేస్తున్నారు. ఆ వివరాలు.

జమ్మూకాశ్మీర్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఒక శునకం అందరి దృష్టిని ఆకర్షించింది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ శిక్షణ ఇచ్చిన ఈ కుక్క, ఉధంపూర్‌లోని 13వ బెటాలియన్ క్యాంపస్‌లో జరిగిన ఆరోగ్య కార్యక్రమంలో పాల్గొంది. ఈ సంవత్సరం "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే థీమ్‌తో యోగా యొక్క ప్రయోజనాలను తెలియజేయడానికి ఈ కార్యక్రమం జరిగింది. 55 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఒక శునకం యోగా చేసింది. ఇది చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆ శునకం తడబడకుండా తాడాసనం, భుజంగాసనం, అష్టాంగ నమస్కారం లాంటి ఆసనాలను అద్భుతంగా ప్రదర్శించింది. ఇది చూసినవారంతా దాని ప్రదర్శనకు ఫిదా అయిపోయారు. ఈ శునకం తన చురుకైన ప్రదర్శనతో మొత్తం కార్యక్రమానికే హైలైట్‌గా నిలిచింది. అక్కడున్న యోగా గురువులు, అధికారులు ఈ శునకాన్ని ప్రశంసలతో మంచెత్తారు. అయితే ఈ శునకాన్ని సిబ్బంది దత్తత తీసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా దానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో యోగా ఆసనాలపై దానికి అభిరుచి పెరిగింది. జవాన్లతో కలిసి ప్రతిరోజూ యోగా చేయడం ప్రారంభించింది. మరోవైపు ఈ శునకం చేసిన యోగా దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీన్ని చూసిన నెటిజన్లు ఆ శునకాన్ని 'యోగాసనాల్లో సూపర్‌స్టార్', 'యోగాస్టార్' అంటూ ప్రశంసిస్తున్నారు. ఈ సంఘటన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిపై బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ మున్ని రామ్ స్పందించారు. "అది ఒక వీధి కుక్క, కానీ మేము దానికి శిక్షణ ఇచ్చాము. శిక్షణ తరువాత అది క్రమశిక్షణకు, మార్పుకు చిహ్నంగా మారింది" అని ఆయన అన్నారు. "యోగా మనుషులకే కాకుండా జంతువులకు కూడా చేరువవుతోందని ఇది చూపిస్తుంది" అని చెప్పారు. మానసిక, శారీరక ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యోగా చేయడం చాలా ముఖ్యం అన్నారు. "ఒక కుక్క చేయగలిగినప్పుడు, మనమెందుకు చేయలేము? ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ప్రజలు యోగాను కేవలం జూన్ 21న మాత్రమే కాకుండా, సంపూర్ణ ఆరోగ్యం కోసం జీవితాంతం ఆచరించాలని మేము కోరుకుంటున్నాము" అని ఆయన అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ సోమవారం 23, జూన్, 2025



# మాపై దాడులను భారత్ ఖండించాలి: ఇరాన్ వినతి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ దాడులను భారత్ ఖండించాలని ఇరాన్ దౌత్యవేత్త కోరారు. ఇరానియన్ ఎంబసీ మిషన్ డిప్యూటీ చీఫ్ జావెద్ హెస్సేనీ మాట్లాడుతూ భారత్ అధికారులతో తాము చర్చలు జరిపామని, అయితే ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ తటస్థ వైఖరితో ఉందని అన్నారు. ఎందుకంటే రెండు దేశాలతోనూ భారత్‌కు మంచి సంబంధాలున్నాయన్నారు. అయితే ఇది ఒక దేశానికి సంబంధించిన దురాక్రమణ విషయమని, అంతర్జాతీయ చట్టం ప్రకారం దానిని ఖండించాలని అన్నారు. గ్లోబల్ సౌత్‌కు ఇండియా లీడర్ అని, ఇజ్రాయెల్ దాడులను న్యూఢిల్లీ వ్యతిరేకించాలని ఇరాన్ ఆశిస్తోందని, భారత్‌తో పాటు ప్రతి దేశం ఇజ్రాయెల్ దాడులను ఖండించాలని ఆయన కోరారు. కాగా, మధ్య ప్రాచ్యంలో శాంతి ప్రక్రియకు ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు పెద్ద ఆటంకంగా మారారని తుర్కియే అధ్యక్షుడు శనివారం రెసెప్ ఎర్డోగాన్ ఆరోపించారు. ఇరాన్‌తో అమెరికా మరో విడత అణు శాంతి చర్చలు జరిపే ముందు ఆ దేశంపై దాడులు జరపడం చర్చల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని, శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావడం ఇజ్రాయెల్ అధ్యక్షుడిని ఇష్టం లేనట్టు కన్పిస్తున్నదని ఆయన విమర్శించారు.

## ట్రంప్‌ను నోబెల్ పురస్కారానికి సిఫారసు చేసిన పాక్.. తీవ్రస్థాయిలో స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్ - నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎస్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు.
ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. గాజాలో జాతి విధ్వంసం జరుగుతోందని.. అమెరికా దాని గురించి ఆందోళన చెందడం లేదని.. ఇజ్రాయెల్ ప్రభుత్వ నేరాలను దాచడమే అమెరికా విధానమన్నారు. గాజాలో జరుగుతున్నది జాతి విధ్వంసం గురించి ఎవరూ మాట్లాడడం లేదని.. ఇజ్రాయెల్‌లో ఎన్ని అణు నిల్వలు ఉన్నాయో ఎవరూ ఎందుకు అడగడం లేదు? ప్రశ్నించారు. అమెరికా ఇక్కడితోనే ఆగదని.. తన మాటలను గుర్తించాలన్నారు. రాబోయే ఐదు పదేళ్లలో ఇరాన్ సైతం ఇదే చేస్తుందని.. ఇతర దేశాలు సహాయం అందిస్తాయన్నారు. అణుబాంబులు, అణ్వాయుధాలు కలిగి ఉండడం ఇజ్రాయెల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక నిరోధకమని ఇప్పుడు గ్రహించిందని.. అంతర్జాతీయ చట్టాన్ని, యూఎన్ చార్టర్‌ను ఉల్లంఘించే అమెరికా ఈ ఏకపక్ష బాంబు దాడిని భారత ప్రభుత్వం ఖండిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు.

## దోమ సైజులో నిఘా డ్రోన్



**న్యూఢిల్లీ-నవభూమి:** సైనిక కార్యకలాపాలను రహస్యంగా కనిపెట్టేందుకు చైనాలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ(ఎన్‌యూడీటీ)కు చెందిన ఓ రోబోటిక్స్ ప్రయోగశాల దోమ పరిమాణంలో ఉన్న ఓ బుల్లి డ్రోన్‌ను తయారుచేసింది. హ్యూమనాయిడ్ మిషన్ల నుంచి కంటికి కనిపించని పరిమాణంలో ఉండే సూక్ష్మ డ్రోన్ల వరకు ప్రయోగశాలలో తాము తయారుచేసిన రోబోలను ఎన్‌యూడీటీ పరిశోధకులు చైనా సెంట్రల్ టెలివిజన్‌కు చెందిన సైనిక చానల్‌లో గత వారాంతంలో ప్రదర్శించారు. దోమంత సైజులో ఉన్న ఓ సూక్ష్మ డ్రోన్‌ను తన చేతివేళ్లలో ఉంచుకుని టీవీ వీక్షకులకు చూపించిన ఓ ఎన్‌యూడీటీ విద్యార్థి ఈ తరహా మైక్రో డ్రోన్లు యుద్ధ రంగంలో శత్రువులకు సంబంధించిన సైనిక రహస్యాలను చిత్రీకరించి, తీసుకువస్తుందని చెప్పాడు.

## అవాంచిత గర్భాన్ని కొనసాగించాలని ఒత్తిడి చేయలేం



**ముంబై-నవభూమి:** అవాంఛిత గర్భాన్ని కొనసాగించమంటూ లైంగిక దాడి బాధితురాలిని ఒత్తిడి చేయలేమని పేర్కొన్న బాంబే హైకోర్టు, వైద్య నిపుణుల నుంచి ప్రతికూల నివేదిక వచ్చినప్పటికీ ఆమె 28 నెలల గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతిని మంజూరు చేసింది. ఆమె అభీష్టానికి వ్యతిరేకంగా బిడ్డను కనాలని ఒత్తిడి చేయడం, ఆమె తన జీవన గమనాన్ని నిర్ణయించుకునే హక్కును అందకుండా చేయడమే అవుతుందని న్యాయస్థానం పేర్కొంది.
బాధితురాలి వయస్సు, గర్భస్థ శిశువు స్థితిని పరిశీలించిన తర్వాత బాలిక గర్భ విచ్ఛిత్తి చాలా ప్రమాదకరమని బాలికను పరీక్షించిన మెడికల్ బోర్డు న్యాయస్థానానికి తెలిపింది. అయినప్పటికీ బాలిక గర్భస్రావానికి అనుమతినిస్తూ జస్టిస్‌లు సాంబ్రే, సచిన్ దేశ్‌ముఖ్‌లతో కూడిన ధర్మాసనం ఈ నెల 17న ఆదేశాలు జారీ చేసింది. 12 ఏండ్ల బాలికపై ఆమె మామ అత్యాచారం చేయడంతో ఆమె గర్భవతి అయ్యింది. ఈ కేసులో ఆమె గర్భాన్ని తొలగించేలా ఆదేశాలివ్వాలంటూ బాధితురాలి తండ్రి హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

# పండగ తెచ్చిన 26 చేపలు



**న్యూఢిల్లీ-నవభూమి:** అదృష్టం ఎప్పుడు, ఎవరి తలుపు తడుతుందో చెప్పలేం. ఒకే ఒక్క రోజులో ఒక మత్స్యకారుడి జీవితం అనూహ్యంగా మారిపోయింది. ఒడిశాలోని బాలాసోర్‌కు చెందిన నానీ గోపాల్ అనే జాలరిని గంగమ్మ కరుణించింది. అతను వేసిన వలలో అరుదైన 'తెలియా భోలా' చేపలు చిక్కాయి. ఇవి ఏకంగా లక్షల్లో పలికి అతని జీవితానికి కీలక మలుపును తీసుకొచ్చాయి. ఈ సంఘటన స్థానిక మత్స్యకారులలో ఆశలు రగిలించడమే కాకుండా.. సముద్ర వనరుల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసింది. నానీ గోపాల్‌కు కలిసొచ్చిన అదృష్టం ఊహించనిది. దిఘా నదీముఖద్వారం (డ్రైవర్జెంట్ రివర్ మౌత్)లో అతను విసిరిన వలలో రెండు, మూడు కాదు.. ఏకంగా 29 అరుదైన తెలియా భోలా చేపలు ఒకేసారి పడ్డాయి. ఈ చేపలు ఒక్కొక్కటి 20 కిలోలకు పైగా బరువు ఉండటంతో.. మొత్తం బరువు వందల కిలోల్లో ఉంది. దీంతో అతని జీవితం రాత్రికి రాత్రే మారిపోయింది. ఈ తెలియా భోలా చేపలకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.. ముఖ్యంగా వాటిలోని ఔషధ గుణాలు ఎక్కువగా ఉండటంతో కొనేందుకు చాలా మంది ఆసక్తి కనబర్చారు.
నదీముఖద్వారంలోని చేపల వేలం కేంద్రంలో ఈ చేపలను కొనుగోలు చేయడానికి వ్యాపారులు పోటీ పడ్డారు. చివరికి.. ఈ మొత్తం 29 చేపలు రూ.33 లక్షల భారీ ధరకు అమ్ముడయ్యాయి. ఇది నానీ గోపాల్‌కు అనూహ్యమైన ఆర్థిక లబ్ధిని చేకూర్చింది. ఒక్క రోజులో ఇంత భారీ మొత్తాన్ని సంపాదించడం అరుదైన సంఘటన. ఈ డబ్బుతో నానీ గోపాల్ తన కుటుంబానికి ఇక ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవని సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. తోటి మత్స్యకారులు కూడా చేపలు పట్టుకునే మా వారిలో ఒకరు ఇలా లక్షాధికారి అయ్యారంటే తమకు కూడా సంతోషమే అని వారు ఆనందంలో మునిగితేలుతున్నారు.
తెలియా భోలా చేపలు ప్రపంచవ్యాప్తంగా వాటి ప్రత్యేకమైన ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందాయి. వీటిని వివిధ రకాల తీవ్రమైన వ్యాధులకు మందుల తయారీలో ఉపయోగిస్తారు. ముఖ్యంగా.. వీటి నుంచి సేకరించే కొన్ని రకాల పదార్థాలు క్యాన్సర్ చికిత్సలో.. రోగనిరోధక శక్తిని పెంచే ఔషధాల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా.. సౌందర్య సాధనాల (కాస్మెటిక్స్) తయారీలో కూడా ఈ చేపల నుంచి లభించే సమ్మేళనాలను ఉపయోగిస్తారు. ఈ ప్రత్యేక లక్షణాల కారణంగానే ఈ చేపలకు మార్కెట్‌లో ఇంతటి అధిక ధర లభిస్తుంది. ఈ సంఘటన ఒడిశాలోని తీర ప్రాంత మత్స్యకారులలో కొత్త ఆశలను చిగురింపజేసింది. సముద్రంలో ఇలాంటి అరుదైన మత్స్య సంపద తమకు కూడా దక్కాలని.. తమ జీవితాలు కూడా నానీ గోపాల్‌లాగే మారాలని వారు కోరుకుంటున్నారు. మత్స్యకారులు నిత్యం సముద్రంలో అనేక కష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తారు. అలాంటి వారిలో ఒకరికి ఇలాంటి అదృష్టం కలిసిరావడం వారికి మానసిక స్థైర్యాన్ని, భవిష్యత్తుపై ఆశను కలిగిస్తుంది. ప్రభుత్వాలు కూడా మత్స్యకారుల సంక్షేమానికి, సురక్షితమైన మత్స్యకారుల విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇలాంటి సంపదను పెంపొందించడానికి, దానిని సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలి. మత్స్య సంపద దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన వనరుగా నిలుస్తుంది.

## కోడలిని చంపి.. ఇంటి ముందు కప్పిపెట్టిన అత్తింటివారు!



**న్యూఢిల్లీ-నవభూమి:** క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రత్యేకంగా వివాహ వ్యవస్థలో నేరాలు పెరిగిపోతున్నాయి. అనేక కారణాల వల్ల భర్తలను భార్యలు, భార్యలను భర్తలు కిరాతకంగా హత్య చేయడం వంటి ఘటనలు ఈ మధ్య సర్వసాధారణం అయిపోయాయి. తాజాగా అలాంటి ఘటనే హర్యానాలోని ఫరీదాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. ఓ 25 ఏళ్ల వివాహితను అత్తింటివారు హత్య చేశారు. ఇంటి గేటు ముందు గోయ్యి తీసి పాతి పెట్టారు. తాజాగా మృతదేహాన్ని వెలికితీయడం స్థానికంగా కలకలం రేపింది. హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్ జిల్లా సికోహాబాద్‌కు చెందిన టానుకు.. అరుణ్ సింగ్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. అరుణ్ స్థానికంగా గార్మెంట్స్ వ్యాపారం చేస్తున్నాడు. అయితే అతడు ఏప్రిల్ 24న తన భార్య కనిపించకుండా పోయిందని పోలీసులకు కంప్లైంట్ ఇచ్చాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే అదే రోజు తన కోడలు తన బాయ్‌ఫ్రెండ్‌తో లేచిపోయిందని ఇరుగుపొరుగు వారితో చెప్పింది. అదే విషయాన్ని టాను తల్లిదండ్రులకు కూడా చెప్పింది.
అయితే రెండు నెలలు గడుస్తున్నా టాను ఆచూకీ తెలియరాలేదు. దీంతో ఆమె తండ్రి (జూన్ 19)న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కూతురు హత్యకు గురై ఉంటుందని ఆరోపించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అయితే రోషన్ నగర్‌లో ఉన్న అరుణ్ సింగ్ ఇంటికి తాళం వేసి ఉండగా.. గురువారం రాత్రి అతడి ఇంటి ముందు తవ్వడం ప్రారంభించారు. శుక్రవారం (జూన్ 20) ఉదయం10 అడుగుల గొయ్యి నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు.

**పక్కాగా స్కెచ్ వేసి..**

అనంతరం పోలీసులు విచారణ చేపట్టగా.. సంచలన విషయాలు బయటపడ్డాయి. టానును ఏప్రిల్ 25న హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె మృతదేహాన్ని ఎలా దాచిపెట్టాలో టాను అత్తింటివారు పక్కాగా పథకం వేశారు. అందులో భాగంగా వారి ఇంటి గేటు బయట రోడ్డును తవ్వారు. నీళ్ల నిలిచిపోకుండా ఒక గుంత తవ్వుతున్నామని పొరుగువారికి చెప్పారు. ఆ రాత్రి టాను మృతదేహాన్ని 10 అడుగుల గొయ్యిలో పాతిపెట్టారు. అనంతరం ఇసుకతో ఆ గుంతను పూడ్చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డారు. కూలీలను ఉపయోగించకుండా, జేసీబీ సహాయంతో ఆ గుంతను పూడ్చేశారు. స్థానికంగా ఉండే ఒక మహిళ ఈ విషయం గురించి మాట్లాడింది. "ఏప్రిల్ 22న మా పొరుగు ఇంట్లో పెళ్లి జరిగింది. ఆ తర్వాత రోజు సాయంత్రం జేసీబీతో రోడ్డు తవ్వడం మొదలుపెట్టారు. ప్రమాదాలు జరగకుండా ఉండటానికి ప్లాస్టిక్ షీట్లతో కప్పారు. కొన్ని రోజుల తర్వాత జేసీబీతో ఆ గుంతను పూడ్చేశారు" అని ఆమె చెప్పింది.
ఈ హరికేష్ తివారీ అనే మరో వ్యక్తి మాట్లాడుతూ మొదట్లో తనకు ఎలాంటి అనుమానం రాలేదని చెప్పాడు. "కుటుంబ సభ్యులు చాలా లోతుగా గుంత తీసి, అందులో మృతదేహాన్ని పాతిపెట్టారు. వెంటనే పూడ్చేశారు. ఎలాంటి వాసన రాకపోవడంతో ఎవరికీ అనుమానం రాలేదు. అన్నీ రాత్రికి రాత్రే చేశారు. మరుసటి ఉదయానికి రోడ్డు సాధారణంగా కనిపించింది" అని ఆయన అన్నాడు. టాను తండ్రి గురువారం సాయంత్రం ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. తన కూతురిని హత్య చేసి ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశాడు. పోలీసులు వెంటనే తవ్వకాలు ప్రారంభించారు. ఆ సమయంలో నిందితుల ఇల్లు తాళం వేసి ఉంది. "శరీరం బాగా కుళ్లిపోయి ఉంది. ఎలాంటి గాయాలు కనిపించలేదు. హత్యకు గల కారణం తెలుసుకోవడానికి పోస్ట్‌మార్టం నివేదిక కోసం ఎదురు చూస్తున్నాం" అని పల్లా ఓ పోలీసు అధికారి సత్య ప్రకాష్ శుక్రవారం తెలిపారు. మృతదేహాన్ని బాద్షా ఖాన్ సివిల్ హాస్పిటల్ మార్చురీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహం బయటపడిన తర్వాత టాను భర్త, మామతో పాటు మరికొందరిపై హత్య కేసు నమోదు చేశారు. "నిందితులను త్వరలో అరెస్టు చేస్తాం" అని ప్రకాష్ శుక్రవారం చెప్పారు. ఈ కేసులో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని టాను కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## ఒక్క రోజు పనిచేయకుండానే రూ.26 లక్షల జీతం.. లక్ అంటే ఇదే మరి




**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక కంపెనీలో ఉద్యోగం పొందిన వ్యక్తి, ఒక్క రోజు కూడా పని చేయకుండానే దాదాపు రూ.26 లక్షలు జీతంగా పొందాడు. ఒప్పందం ప్రకారం నవంబర్ 2024 నుంచి ఐదు నెలల పాటు నెలకు రూ.1.69 లక్షల జీతంతో ఉద్యోగం చేయాల్సి ఉంది. కానీ, సదరు కంపెనీ అతడ్ని ఉద్యోగంలో చేరాలని పిలవకపోవడంతో ఆ వ్యక్తి కోర్టును ఆశ్రయించి నష్టపరిహారం పొందాడు. ఈ ఘటన యూఏఈలోని అబుదాబీలో చోటచేసుకుంది. గతంలోఓ భారతీయ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడితే యూఏఈ కోర్టు రూ.11 కోట్ల పరిహారం ఇచ్చింది. వివరాల్లోకి వెళితే, ఉద్యోగం కోసం ఒక వ్యక్తి, ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం.. అబుదాబీకి చెందిన ఓ సంస్థ... ఓ వ్యక్తిని ప్రాథమిక వేతనం 7200 ధీర్హామ్‌లు (సుమారు ?1.70 లక్షలు) సహా మొత్తం నెలకు 24,000 ధీర్హామ్‌లతో (సుమారు ?5.65 లక్షలు) ఉద్యోగంలోకి తీసుకుంది. నవంబరు 11 2024 నుంచి ఏప్రిల్ 7 2025 వరకు ఐదు నెలల కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. కానీ, అయినప్పటికీ కంపెనీ ఎప్పటికప్పుడు జాయినింగ్ తేదీని వాయిదా వేస్తూ జీతం చెల్లించలేదు. దీంతో ఎదురుచూసి విసిగిపోయిన సదరు వ్యక్తి కోర్టులో దావా వేశాడు. ఈ అంశంపై విచారణ చేపట్టిన యూఈఏ కోర్టు.. అతడికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. కంపెనీ తరఫున న్యాయవాది కేసును మరో విభాగానికి బదిలీ చేయాలని కోరినా కోర్టు అందుకు తిరస్కరించింది. వేతనం వివరాలు, ఒప్పంద పత్రాల ఆధారంగా కంపెనీయే నిబంధనలను ఉల్లంఘించినట్టు నిర్ధారించింది. యూఏఈ కార్మిక చట్టం ప్రకారం జీతాలు సమయానికి చెల్లించాల్సిందేని. ఉద్యోగి అధికారికంగా అంగీకరించకపోతే లేదా కంపెనీకి చట్టబద్ధ ఆధారాలు లేకపోతే జీతాన్ని నిలిపివేయలేరని తేల్చిచెప్పింది..
అయితే, ఉద్యోగి విధులకు హాజరుకాలేదని, సెలవు తీసుకున్నాడని కంపెనీ ఆరోపించింది. కానీ ఆ విషయంపై సరైన దర్యాప్తు లేదని కోర్టు గుర్తించింది. ఆ వ్యక్తి ఎనిమిది రోజుల సెలవును అంగీకరించడంతో కోర్టు నాలుగు నెలలు 18 రోజులకు సంబంధించిన జీతాన్ని చెల్లించాలని ఆదేశించింది. తమ వాదనకు సంబంధించిన ఆధారాలను సంస్థ చూపించలేకపోవడంతో కోర్టు దాని వాదనను తోసిపుచ్చింది. "ఒప్పందం అమలు చేయడంలో కంపెనీ విఫలమైంది" అని కోర్టు పేర్కొంది. కాబట్టి, ఉద్యోగికి రూ.26 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఇటీవలే ఓ భారతీయ బిలియనీర్‌కు మనీల్యాండరింగ్ కేసులో దుబాయ్ కోర్టు జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. గతంలో స్పెయిన్‌లో ఇటువంటి సంఘటనే చోటుచేసుకుంది. కాడిజ్ నగర పాలక సంస్థలో పనిచేసే జొక్విన్ గార్సియా అనే ఉద్యోగి కనీసం ఆరేళ్ల పాటు ఆఫీసుకు హాజరుకాకుండానే జీతం తీసుకున్నాడ. ఈ విషయం 2010లో వెలుగులోకి రాగా.. అప్పటికి 'దీర్ఘకాల సేవలకు' గౌరవ వేతనం పొందుతున్నట్టు తేలింది. 69 ఏళ్ల ఆ ఇంజినీర్ 1990 నుంచి ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారు. 1996లో ఆయనను నగరంలోని నీటి సరఫరా విభాగానికి బదిలీ చేసి, ఓ మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పర్యవేక్షించమన్నారు. కానీ, అతడు దీర్ఘకాలిక సెలవు పెట్టినా.. పూర్తి వేతనం అందుకున్నాడు. దీనిపై ఆ నగర డిప్యూటీ మేయర్ జార్జ్ ఫెర్నాండేజ్ వ్యాఖ్యలను స్థానిక పత్రిక ఉటంకిస్తూ.. 'ఆయన వేతనం జాబితాలో ఉన్నాడు. నేను ఆశ్చర్యపోయాను.. ఈ వ్యక్తి ఎక్కడ ఉన్నాడు? పదవీ విరమణ చేశాడా? మరణించాడా?' అని అన్నారు.

## ఇండిగో విమానం పైలట్ 'మేడే కాల్'




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల అహ్మదాబ్బాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం.. కుప్పకూలి 272 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన తర్వాత పలు విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడుతుండటంతో.. విమాన ప్రయాణికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. తాజాగా ఇండిగో విమానంలో ఏర్పడిన పరిస్థితి.. తీవ్ర సంచలనంగా మారింది. గువాహటి నుంచి చెన్నైకి 168 మంది ప్రయాణికులతో బయల్దేరిన ఇండిగో విమానం గురువారం బెంగళూరులో అత్యవసరంగా ల్యాండ్ అయింది.
ఈ ఇండిగో విమానంలో ఇంధనం తక్కువగా ఉండటంతో పైలట్లు మేడే కాల్ చేశారు. దీంతో చెన్నై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించగా.. అక్కడ రద్దీగా ఉండటం వల్ల విమానం సమయానికి ల్యాండ్ కాలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆ విమానాన్ని బెంగళూరుకు మళ్లించాల్సి వచ్చింది. గురువారం సాయంత్రం 4:40 గంటలకు గువాహటి నుంచి ఇండిగో 6%జు-6764 (ూ%321) విమానం బయలుదేరింది. రాత్రి 7:45 గంటలకు చెన్నై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేయడానికి పైలట్ ప్రయత్నించాడు. కానీ రద్దీ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ ) నుంచి అనుమతి లభించలేదు. దీంతో విమానాన్ని కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టించాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఆ విమానంలో ఇంధనం అయిపోతుండటంతో పరిస్థితిని గమనించిన పైలట్లు వెంటనే మేడే కాల్ చేశారు. మేడే కాల్ అంటే విమానయానంలో అత్యవసర పరిస్థితి అని అర్థం. దీంతో వెంటనే స్పందించిన ఏటీసీ గ్రౌండ్ సిబ్బందిని అలర్ట్ చేసింది. రంగంలోకి దిగిన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది వైద్య, అగ్నిమాపక సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. రాత్రి 8:20 గంటలకు విమానం బెంగళూరులోని కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయిందని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ విషయాన్ని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు ధృవీకరించారు. ఇటీవల అహ్మదాబాద్‌లో ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం కూడా కూలిపోయే ముందు పైలట్లు మేడే కాల్ చేశారు. జూన్ 12వ తేదీన జరిగిన ఈ ఘటనలో విమానం నివాస భవనాలపై పడిపోవడంతో విమానంలో ఉన్న ప్రయాణికులతోపాటు ఆ భవనంలో ఉన్న వారు సహా మొత్తం 272 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజా ఘటనలో ఇండిగో విమానం మాత్రం సురక్షితంగా ల్యాండ్ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.
అహ్మదాబాద్ ప్రమాదం: రమేష్ మరో వీడియో.. ఎలా నడుచుకుంటూ వచ్చాడో చూడండి..

## బైక్‌లు, స్కూటీలు కొనేవారికి గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు బైక్ గానీ, స్కూటీ గానీ కొంటున్నారా. అయితే మీకో గుడ్‌న్యూస్. ఇక ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసేవారికి ఇక నుంచి బండితోపాటు 2 హెల్మెట్లు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. బైక్ నడిపే వ్యక్తితోపాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకునేలా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతోపాటు దేశంలో విక్రయించే అన్ని టూ వీలర్స్‌కు యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్)ను తప్పనిసరి చేయాలని తేల్చి చెప్పింది.
కంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ద్విచక్ర వాహనాల ప్రమాదాలను నియంత్రించేందుకు కొత్త భద్రతా నియమాలను తీసుకువచ్చింది. ఇక నుంచి బైక్, స్కూటీ కొనుగోలు చేసేవారికి.. రెండు బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్‌లను అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2026 జనవరి 1వ తేదీ నుంచి విక్రయించే అన్ని టూవీలర్ వెహికల్స్‌కు రెండు హెల్మెట్‌లను ఉచితంగా అందించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండగా.. ద్విచక్ర వాహన ప్రమాదంలో చనిపోయిన వారిలో అత్యధిక మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని.. ఇప్పటికే అనేకసార్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే బైక్‌పై ప్రయాణించే డ్రైవర్‌తోపాటు వెనకాల కూర్చున్న వ్యక్తి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రతి కొత్త బైక్, స్కూటీతో పాటు రెండు బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్‌లు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త రూల్ కారణంగా రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ భద్రత కూడా పటిష్టమవుతుందని కేంద్రం వెల్లడించింది. అయితే రెండు హెల్మెట్లకు బీఐఎస్ సర్టిఫికేషన్ ఉన్నవి మాత్రమే ఇవ్వాలని పేర్కొంది. దీంతోపాటు దేశంలో విక్రయించే అన్ని కొత్త ద్విచక్ర వాహనాలు, స్కూటర్లు, మోటార్ సైకిళ్లు.. ఇంజిన్ పరిమాణంతో సంబంధం లేకుండా యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ( ఏబీఎస్ )ను ఇన్‌స్టాల్ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తప్పనిసరి చేసింది.



# లింఫొడీమా ఎందుకు

దీన్ని లింఫొడీమా అంటారు. లింఫొడీమా అంటే అవయవ వాపు. లింఫ్ గ్రంథుల నుంచి స్రవించే స్రావం కణజాలాలకు చేరకుండా, నిల్వ ఉండిపోతే ఇలా జరుగుతుంది. ఫలితంగా ఆయా ప్రదేశాలతో సంబంధం ఉన్న కాళ్లు, చేతులు, ముఖం... వాచిపోతాయి. ఈ సమస్య క్రమేపీ పెరుగుతుంది. కాబట్టి ప్రారంభంలోనే గుర్తించి జాగ్రత్తపడడం అవసరం. లింఫోడీమా వాపు సాధారణ వాపు కంటే భిన్నంగా ఉంటుంది. కాళ్లలో తలెత్తే లింఫోడీమా అయినా, చేతుల్లో తలెత్తే లింఫోడీమా అయినా, వేళ్ల పైన ఉండే చర్మం ఉబ్బిపోయి, వేళ్లతో పట్టుకుని లాగడానికి సాధ్యపడదు. ఇలా ప్రారంభంలోనే గుర్తిస్తే బిగుతైన 'లింఫాటిక్ గార్మెంట్స్' వేసి వాపును అదుపులో ఉంచుకోవచ్చు.

చికిత్స ఇలా..లింఫ్ స్రావం పేరుకుపోవడం కారణంగా లింఫోడీమా తలెత్తినప్పుడు, ఆ స్రావాన్ని తిరిగి ఆ ప్రదేశం నుంచి వెనక్కి వెళ్లేలా చేయడమే ఈ సమస్యకు ప్రధాన చికిత్స. ఇందుకోసం మూడు రకాల పద్ధతులను అనుసరించాలి. అవేంటంటే....మర్దన: మర్దన వల్ల మూసుకుపోయిన నాళాలు తెరుచుకోకపోయినా, చర్మం అడుగున కొత్త నాళాలు ఏర్పడేలా చేయవచ్చు. ఫలితంగా స్రావం వెనక్కి వెళ్లిపోతుంది. అయితే మర్దన కోసం ఎలాంటి నూనెలూ వాడకూడదు. మర్దన విధానం వైద్యుల దగ్గరే నేర్చుకుని అనుసరించాలి.



# హెల్దీ స్నేహం...



స్నేహాలు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటే ఆశ్చర్యంగా ఉంది కదా... కానీ కొందరు అధ్యయనకారులు చేసిన ఒక స్టడీ ప్రకారం మనకున్న సావాసాలను బట్టి కూడా మన ఆరోగ్యం తీరుతెన్నులు ఉంటాయట. వారు చేసిన స్టడీలో ఇరవై ఏళ్ల వయసులో ఏర్పడ్డ స్నేహాలు భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సామాజిక సంబంధాలను పెంపొందించడంలో సహాయపడతాయట. దీని వల్ల యువతలో ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి సమస్యలూ రావట. వ్యక్తుల మధ్య బంధాలు గాఢంగా ఉంటే యాంగ్జయిటీ, డిప్రెషన్‌లు తలెత్తవట. అంతేకాదు 20లలో ఉన్నప్పుడు చాలామంది స్నేహితులుండాలిట. అదే 30 ఏళ్లు దాటిన తర్వాత మాత్రం స్నేహాలు 'సెలక్టివ్'గా ఉంటేనే మంచిదట. మంచి స్నేహితులు ఎప్పుడూ సంతోషాన్నిస్తారు. జీవితాంతం తామున్నామనే భరోసాను స్నేహితులకు కలిగిస్తారు. ఇలాంటి వాళ్లకి డిప్రెషన్, యాంగ్జయిటీ లాంటి బాధలు ఉండవట. ఒత్తిడి చాలా ప్రమాదకారి. దీనివల్ల శరీరంలో రసాయన మార్పులు సంభవించి రోగనిరోధకశక్తి తగ్గుతుంది. అయితే మంచి స్నేహాలున్నవారిలో ఒత్తిడి సమస్య ఉండదట. అంతేకాదు వారి మధ్య స్నేహం టీమ్ బిల్డింగ్ టాక్టిక్స్‌ను పెంచుతుందిట. లైఫ్ స్కిల్స్‌ను నేర్పుతుందిట. అయితే ఏదీ అతిగా ఉండకూడదని మన పెద్దలంటారు. అందుకే ఎక్కువమందితో స్నేహాలు చేయడం కూడా మంచిది కాదు. స్నేహాలు అపరిమితంగా ఉంటే అది పనిమీద ప్రభావం చూపుతాయి. చదువులను దెబ్బతీస్తాయి. కుటుంబ సంబంధాలకు దూరం చేస్తాయి. అంతేకాదు పీర్ ప్రెషర్ వల్ల చెడు అలవాట్లకు అంటే మద్యం తాగడం, సిగరెట్లు, డ్రగ్స్‌కు బానిసలయ్యే ప్రమాదం కూడా ఉంది. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్నేహాలకు దూరం చేయకూడదు. స్నేహితులుంటే పిల్లలు సరిగా చదువుకోరనే అభిప్రాయం చాలామంది పెద్దవాళ్లల్లో ఉంది. నిజానికి స్నేహితుల వల్లే పిల్లలు తమ లోపలున్న అభిరుచులేమిటో తెలుసుకోగలుగుతారు. తమదైన వ్యక్తిత్వాలను పెంచుకోగలుగుతారు. చక్కటి స్నేహాలతో తమ పర్సనాలిటీని తీర్చిదిద్దుకోగలుగుతారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ఇష్టాయిష్టాలు గమనించకుండా 'వారితో స్నేహం చేయి...వీరితో స్నేహం చేయొద్దు' అని వాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. ఫలితంగా వాళు డిప్రెషన్‌కు లోనవుతారు. వారిలో యాంగ్జయిటీ, ఇదీ అని చెప్పలేని ఫోబియా పెరుగుతాయి. అందుకే తల్లిదండ్రులు కూడా పిల్లల మనస్తత్వాలను, వారి ఇష్టాలను గమనించుకుంటూ వారిని సరైన దారిలో పెట్టాలి. పిల్లల మధ్య స్నేహాలను ప్రోత్సహించాలి. వారిని ఆరోగ్యవంతులుగా ఉంచాలి.

**మంచి స్నేహితులు ఎలా ఉండాలి...**

జడ్జిమెంటల్‌గా ఉండకూడదు.

అసూయ, స్వార్థం, దురాశ లాంటి గుణాలు ఉండకూడదు.

అలాగే ఎలాంటి పరిస్థితుల్లోనూ వాళ్లు హద్దులు దాటి ప్రవర్తించకూడదు.

స్నేహితుని మైండ్‌సెట్ ఎలాంటిదో అర్థం చేసుకోవాలి.

స్నేహితులు తమ పనిపై దృష్టి నిలిపేలా సహకరించాలే తప్ప వారి పనిని డిస్టర్బ్ చేయకూడదు.

స్నేహితుల నుంచి రివార్డులు ఆశించి సహాయం చేయకూడదు.

కష్టసుఖాల్లో ఒకరికొకరు సహాయపడాలి.

చెడు అలవాట్లకు, స్నేహాలకు అలవాటుపడకుండా తమ స్నేహితులను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుండాలి.

# చీరకు మల్లే జీరాడుతూ



సల్వార్, కమీజ్ అంటే కొన్నాళ్ల క్రితం వరకు కూడా కమీజ్ పొడవు మోకాళ్ల వరకో లేదో కాస్త కిందుగానో ఉండాల్సిందే. కాని ఎప్పుడూ ఒకేలాంటి డ్రస్ డిజైన్లతో విసుగెత్తిపోయి కమీజ్ పొడవును ఏకంగా పెంచేశారు డిజైనర్లు. అలా పెరిగి పెరిగి ఆ పొడవు చివరకు ఎంత వరకు వచ్చిందంటే పాదాలమీద జీరాడేవరకు. అచ్చం చీర కుచ్చుళ్లకు మల్లే. వీటికిందకు సల్వార్‌కు బదులుగా లాంగ్‌స్కర్ట్స్, లూజ్‌గా ఉండే పారలల్ ప్యాంట్ల వంటివి వేసుకుంటున్నారు. ఏ మోడల్ అయితేనేం కాని జోడీ బాగా కుదిరింది ఈ స్టయిల్‌కు.

**ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ మంత్ర**

ఆన్‌లైన్ అలవాటయ్యాక ఫ్యాషన్ మంత్రం పఠించేవాళ్ల సంఖ్య పెరిగిపోయింది. ఒక్క క్లిక్‌తో నచ్చిన కాస్ట్యూమ్స్ వచ్చేస్తుండటంతో ఆన్..లైన్స్ ఆర్ బిజీ అయిపోతున్నాయి. ఓ కన్సల్టింగ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆన్‌లైన్ అంగట్లో ఫ్యాషన్ పొటెన్షియల్ ఏ రేంజ్‌లో ఉందో వెల్లడైంది.

## ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ షాపింగ్ చేస్తున్న మహిళల సంఖ్య..



2015 లో 1.5 కోట్లు

2020లో 7.5 కోట్లు

ఫ్యాషన్ ట్రెండ్స్ గురించి ఆన్‌లైన్‌లో షేర్ చేసుకుంటున్న మహిళల సంఖ్య గతేడాదితో పోలిస్తే 2020 నాటికి 110% పెరగనుంది.

2015లో 20%

2020లో 42%

గూగుల్‌లో సెకనుకొకరు నయా ఫ్యాషన్స్ గురించి సెర్చ్ చేస్తున్నారు.

ఆన్‌లైన్ రిటైల్ మార్కెట్‌లో ఫ్యాషన్ సెక్టార్ వాటా ఈ ఏడాది 20% ఉంటే.. వచ్చే ఏడాది నాటికి 23-25% వరకు పెరగనుంది.

ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ రెవెన్యూ వచ్చే ఏడాది 35-40% అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ వస్తువులదే రాజ్యం. అయితే 2020 నాటికి ఆన్‌లైన్ మార్కెటింగ్ కస్టమర్లలో ప్రతి ముగ్గురిలో ఒక్కరు లైఫ్‌స్టయిల్-ఫ్యాషన్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేస్తారని అంచనా.

# ఆరోగ్యకరమైన హృదయానికి ఐదు సాధారణ సూత్రాలు



మనదేశంలో సగటు శ్రమజీవుల పౌరుల నిశ్చల జీవితాలపై శరవేగంగా పెరుగుతున్న కార్డియో వాస్కులర్ - గుండె సంబంధ వ్యాధులు (సీవీడీ) ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పౌరుల ఆరోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన చికిత్సను అందిస్తూ సమర్థవంతంగా వాటిని నివారిస్తూ పౌరుల గుండెలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వైద్యులు మెరుగైన వైద్య చికిత్సా విధానాలు అమలు చేస్తున్నారు. తొలి దశలో పౌరుల ఆరోగ్య పరిరక్షణలో రక్షణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తమ ఆరోగ్యం పట్ల ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకుంటే వారిలో జీవన విధానంలో పలు సాధారణ మార్పులు చేసుకుంటే సరి. ఆరోగ్యం పట్ల స్పృహతో పౌరులు తమ జీవన పద్ధతుల్లో ఐదు సాధారణ మార్పులు చేసుకుంటే గుండె సంబంధ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా గణనీయ స్థాయిలో సానుకూల ఫలితం సాధించొచ్చు.

**సుసంపన్న పౌష్టికాహారంతోనే ఆరోగ్య పరిరక్షణ:**

పౌరుల ఆరోగ్యానికి స్థూలంగా పౌష్టికాహారం కీలకం. పౌష్టికాహారంపై జరిగిన అధ్యయనంలో గుండె ఆరోగ్య కరంగా ఉండాలంటే పౌరులు ప్రతిరోజూ 43 గ్రాముల బాదంపప్పు తినడంతో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గిపోవడంతోపాటు గుండెలో కడుపు మంట స్థాయి కూడా తగ్గిస్తుంది. ఒమేగా - 3 ప్రోటీన్లకు సరైన వనరైన చేపలు తినడంతో లబ్ది చేకూరుతుంది.

**చురుకైన జీవన విధానం అలవర్చుకోవాలిలా**

భౌతిక శ్రమ గుండెకు ఒక వరం వంటిది. అమెరికా హార్ట్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం ప్రతి వారం 150 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా 75 నిమిషాల సేపు తీవ్రమైన వ్యాయామం చేసినా సరిపోతుంది.

ఆరోగ్యకరంగా నడుము నిర్వహణ

నేరుగా దామాషా ప్రకారం గుండె, రక్తనాళాలను ఆరోగ్యకరంగా ఉంచాలంటే నడుము ఆరోగ్యకరంగా ఉండాలి. పొత్తికడుపు కొవ్వు పెరుగుదల రక్తంలో పంచదార (మధుమేహం) స్థాయిని, అధిక రక్తపోటును పెంచుతుంది. కృత్రిమ ట్రైగ్లిజరైడ్లతో గుండె సంబంధ రోగాల పెరుగుదలకు కారణమవుతుంది. ప్రతిరోజూ 42 గ్రాముల బాదం పలుకులు తినే వారిలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయి గణనీయంగా పెరుగుతుంది. బొడ్డు (బెల్లీ ఫ్యాట్)పై కొవ్వు, నడుము చుట్టు కొలతలు సరైన స్థాయికి తగ్గుముఖం పడటంతోపాటు గుండె సంబంధ రోగాలకు కారణాలను విశ్లేషిస్తుంది.

**దుమ పానంతో తీవ్రమైన గుండెపోటు**

సిగరెట్లు తాగడంతో ధమనుల లైనింగ్ దెబ్బ తీస్తుంది. తద్వారా కొవ్వులు ఘనీభవించడానికి దారి తీస్తుంది. సిగరెట్లు తాగడం వల్ల తీవ్రస్థాయిలో గుండెపోటు వస్తుంది.

**ఏబీసీని నియంత్రణలో ఉంచుకోవాలి**

ప్రతి పౌరుడు తన 'ఏబీసీ' స్థాయిని ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలి. బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రించుకోవాలి. గ్లైకేటెడ్ హిమోగ్లోబిన్‌ను పరీక్షించే 'ఎ1సి' పరీక్ష తప్పనిసరి. ప్రతి ఒక్కరి గుండెను ఆరోగ్యకరంగా కాపాడుకునేందుకు ఎబీసీ స్థాయిని నియంత్రించుకోవాలి. తద్వారా మాత్రమే మీ బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిని నిర్దేశిత స్థాయిలో కొనసాగిస్తాయి. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఈ అంశాలపై ప్రతిజ్ఞ చేస్తే గుండె ఆరోగ్యకరంగా ఉండటంతోపాటు మెరుగైన జీవన విధానాన్ని అందుబాటులో ఉంచుతుంది.

# విప్ప.. ఎంతో గొప్ప



విప్ప చెట్టు బెరడును మెత్తగా దంచి రసం తీసి 5 మి.లీ. చొప్పున సేవిస్తే మేహవాతం నొప్పులు, రక్తపిత్తం వాతం తగ్గిపోతాయి.

ఎండిన విప్ప పూవులను వెచ్చచేసి, కాపడం పెడితే, వృషణాల వాపు, నొప్పి తగ్గుతాయి.

విప్పనూనెను పైన రాస్తే, దురదలు, వాపు నశిస్తాయి. చిన్న పిల్లల చేతుల మీద తరుచూ వచ్చే దురదలు కూడా తగ్గిపోతాయి.

విప్ప వేరు, 10 గ్రాముల తపసి చె ట్టు వేరు, ఆముదం వేరు దంచి, 50 మి.లీ. నీటితో కలిపి వడబోసి ఆ రసాన్ని తాగిస్తే గర్భస్రావ సమస్యనుంచి బయటపడవచ్చు.

50 గ్రాముల విప్ప చెట్టు పట్టను దంచి 100 మి.లీ నీటిలో కాచి ఆ కషాయాన్ని వెర్రికుక్క కరిచిన రోజున 30 మి.లీ. చొప్పున రెండు మోతాదులు, ఆ మర్నాడు ఒక మోతాదు ఇస్తే హైడ్రోఫోబియా బారిన పడకుండా ఉంచవచ్చు.

**విప్ప నూనెను తల కుదుళ్లకు పట్టిస్తే చుండ్రు తగ్గుతుంది.**

విప్ప కాయలను నూరి లేపనంగా వేస్తే గజ్జి కురుపులు మానిపోతాయి.

విప్ప బెరడును నములుతూ ఉంటే, చిగుళ్ల కణజాలం నశించిపోవడం వల్ల ఏర్పడే మచ్చలు తగ్గడమే కాకుండా, తీవ్రమైన పంటి నొప్పి కూడా తగ్గిపోతుంది. గుట్కా, జర్దా లాంటివి తినే వారికి ఇది మేలు చేస్తుంది.

మామిడి, నేరేడు, విప్ప మర్రి నీటి చిగుళ్లను ముద్దగా నూరి, 4 రెట్ల నువ్వుల నూనెలో వేసి కాచి ఆ తైలాన్ని చెవిలో వేస్తే చెవిలోని ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి.

# కుప్పడం చీరలకు కొత్త గుర్తింపు



కుప్పడం చీరలు.. చాలా మందికి ఇంకా తెలియని అద్భుతమైన నేత చీరలు. తాజాగా ఈ చీరలకు 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) కార్యక్రమంలో భాగంగా జాతీయ అవార్డు లభించింది. దీనిని వచ్చే నెల 14వ తేదీన ఢిల్లీలో అందిస్తారు..

బాపట్ల జిల్లాలోని చీరాలకు జాతీయోద్యమంలో ఒక ప్రత్యేకత ఉంది. స్వదేశీ ఉద్యమంలో భాగంగా మహ్మాతాగాంధీకి మద్దతుగా ఈ ప్రాంత ప్రజలు విదేశీ గుడ్డలను బహిష్కరించారు. వేల సంఖ్యలో నేత కార్మికులు గుడ్డలను నేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఆ రోజుల్లో దీనిని చాలా మంది ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించేవారు. ఆ సమయంలో ప్రారంభమయిన నేత ఉద్యమం కొనసాగుతూ వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన చాలా కాలం తర్వాత కూడా చీరాలకు చెందిన నేతకు.. ముఖ్యంగా కుప్పాడం చీరలకు మంచి ఆదరణ లభించింది. కానీ ఆధునిక కాలంలో నేత వస్త్రాలకు ఆదరణ తగ్గటంతో కుప్పాడం చీరలను నేసేవారి సంఖ్య కూడా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం చీరాల ప్రాంతంలో ఐదువేల నేత మగ్గాలు ఉంటే- కేవలం రెండు వేల మగ్గాలపై మాత్రమే చీరలను నేస్తున్నారు. తాజాగా వచ్చిన జాతీయ అవార్డు వల్ల దేశవ్యాప్తంగా ఈ చీరలకు ఆదరణ పెరుగుతుందని.. ఎక్కువ మంది కొనుగోలు చేస్తారని స్థానిక చేనేత కార్మికులు ఆశిస్తున్నారు.

ప్రత్యేకతలివే...చీరకు అంచు ఒక ప్రత్యేకతను ఇస్తుంది. ఈ అంచు ఎంత భిన్నంగా ఉంటే- చీర అంత అందంగా తయారవుతుంది. సాధారణంగా దేశంలో వివిధ ప్రాంతాల్లో నేసే నేత చీరల అంచు ఐదు అంగుళాలకు మించదు. కానీ కుప్పాడం చీరల అంచు మాత్రం 18 అంగుళాలు ఉంటుంది. "చీర అంచే కుప్పడం ప్రత్యేకత. ఈ అంచులో నేసే డిజైన్లు మిగిలిన చేనేతలకు భిన్నంగా ఉంటాయి. నేతలోనే ఈ అంచు కూడా తయారవుతుంది. ఈ అంచులను తయారుచేయటానికి ప్రత్యేకమైన నాడులు.. అచ్చులు ఉంటాయి. ఒక సారి నేసిన తర్వాత చీరలోనే అంచు కలిసిపోతుంది.." అంటారు ఈ చీరలను నేసే హెచ్చిన భువనేశ్వరి. ఈ చీరలను నేయటానికి ఎక్కువ సమయం కూడా పడుతుంది. "రోజుకు ఇద్దరు పనిచేస్తే- ఒక చీర నేయటానికి మూడు నుంచి నాలుగు రోజులు పడుతుంది. అందువల్ల ఖరీదు పెరుగుతుంది. మంచి కుప్పడం సిల్క్ చీరను తయారుచేయటానికి ముడి సరుకుతో కలిపి 3 నుంచి 8వేల వరకూ అవుతుంది. పట్టణాలలో పెద్ద పెద్ద దుకాణాలలో వీటిని రెట్టింపు ధరకు అమ్ముతారు" అంటారు భువనేశ్వరి. ఈ ఆధునిక యుగంలో ప్రజలు కొత్త కొత్త డిజైన్లను కోరుకుంటున్నారు. ఈ డిజైన్లను అందించలేని చేనేతలకు ఎక్కువ డిమాండ్ ఉండటం లేదు. "కొత్త డిజైన్లు తయారుచేసి మార్కెట్‌లో ప్రవేశపెట్టాలంటే డిమాండ్ ఎక్కువగా ఉండాలి. అంతే కాకుండా ఈ కళపై ఆసక్తి ఉండాలి. ఈ ఆసక్తి రావాలంటే యువతీ, యువకులకు మంచి వేతనాలు లభించాలి. ప్రభుత్వం నుంచి బ్యాంకుల నుంచి ప్రోత్సాహం లభించాలి. ప్రస్తుతం కుప్పడం చీరల నేత విషయంలో మేము ఎదుర్కొంటున్న సమస్యలివే.." అంటారు మాస్టర్ వీవర్ సిద్ది బుచ్చేశ్వరరావు. ప్రస్తుతం ఎక్కువ ఆదరణ లేకపోయినా- ప్రతి రోజూ కనీసం రెండు వేల మంది కార్మికులు మగ్గాలపై చీరలను నేస్తున్నారు. ఈ చీరకు లభించిన జాతీయ అవార్డు వల్ల ప్రజలకు ఈ చీరలపై అవగాహన పెరుగుతుందని.. దీని ద్వారా డిమాండ్ వస్తుందని చేనేత కార్మికులు ఆశిస్తున్నారు. వీరి ఆశలు ఫలించాలని.. ఈ చీరలకు జాతీయ, అంతర్జాతీయ వ్యాప్తంగా గుర్తింపు రావాలని కోరుకుందాం.

# పండ్లు తింటే రక్తపోటు పరార్!



రక్తపోటును అదుపులో ఉంచుకోవాలంటే పండ్లను అధికంగా తీసుకోమంటున్నారు పరిశోధకులు. యాపిల్స్, పియర్స్, ద్రాక్షలు, ఎండు ద్రాక్షలు, ఇతర డ్రైఫ్రూట్స్ తీసుకుంటే రక్తపోటు పెరిగే అవకాశం తక్కువని సూచిస్తున్నారు. పండ్లు ఎక్కువగా తీసుకోని వాళ్లకంటే పండ్లు తినేవాళ్లలో అధిక రక్తపోటు అవకాశం చాలా తక్కువ. బ్రాకోలి, క్యారెట్ లాంటి కూరగాయలు కూడా అధిక రక్తపోటును తగ్గించడంలో తోడ్పడతాయి. ఈ పండ్లు, కూరగాయల్లో పొటాషియం, ఫ్లేవినాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండూ కూడా రక్తపోటును తగ్గించడంలో కీలకమైనవని చెబుతున్నారు పోషకాహార నిపుణులు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
సోమవారం
23 । జూన్ । 2025

# వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే.. ఈసారి ఎన్నో తెలుసా..




**న్యూఢిల్లీ- నవభూమి:**చాలా రోజుల తర్వాత వచ్చే వారం స్టాక్ మార్కెట్లో ఐపీఓల సందడి పెరగనుంది. ఎందుకంటే జూన్ 23 నుంచి మొదలయ్యే వారంలో ఏకంగా 12 కంపెనీల రాబోతున్నాయి. ఇవి స్టాక్ మార్కెట్ నుంచి రూ. 15,800 కోట్లు సేకరించనున్నాయి. స్పెషల్ ఏంటంటే ఈ 12 5 మెయిన్‌బోర్డ్ కంపెనీలకు చెందినవే. మధ్య ప్రాచ్య దేశాలు, సుంకాల వల్ల ఏర్పడిన అస్థిరత ఉన్నప్పటికీ, స్టాక్ మార్కెట్ చాలా సానుకూలంగా కనిపించడం విశేషం.జూన్ 24 నుంచి మెయిన్‌బోర్డ్ విభాగం కింద మూడు ఒకే రోజు, ఒకేసారి మొదలు కానున్నాయి. వీటిలో ముంబైకి చెందిన రియల్ ఎస్టేట్ డెవలపర్ కల్పతరు ఒక్కో షేరుకు రూ. 387-414 ధరలతో రూ. 1,590 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. మరో సంస్థ పారిశ్రామిక గ్యాస్ ప్రొవైడర్ ఎల్లెన్‌బెర్రీ ఒక్కో షేరుకు రూ. 380-400 ధరలతో బ్యాండ్‌తో మొదటి పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 852.53 కోట్లు సేకరించాలని భావిస్తోంది. న్యూఢిల్లీకి చెందిన కంపెనీ గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ ఒక్కో షేరుకు రూ. 67-71 ధరలతో పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 119 కోట్లు సేకరించాలని చూస్తోంది. ఈ మూడు జూన్ 26న ముగుస్తాయి.సంవత్సరంలో అతిపెద్ద ఇదే సమయంలో ఈ ఏడాది అతిపెద్ద జూన్ 25న రానుంది. ఇది బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్. దీని పరిమాణం రూ. 12,500 కోట్లు. ఈ జూన్ 27న ముగుస్తుంది. ఈ కంపెనీ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 700-740గా నిర్ణయించారు. ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డెడ్ స్టీల్ పైపులు, స్ట్రక్చరల్ ట్యూబ్‌లను తయారు చేసే సంస్థ సంభవ్ స్టీల్ ట్యూబ్స్ కూడా జూన్ 25న ప్రారంభం కానుంది.

## ఒక్కరోజులో సీన్ రివర్స్.. బంగారం ధరల్లో ఊహించని మార్పు..



**న్యూఢిల్లీ- నవభూమి:**ధరలు తగ్గాయని సంతోషపడిన పసిడి కొనుగోలుదారులకు ఊహించని షాక్ తగిలింది. ధరల తగ్గుదల ఒక్క రోజు మురిపమే అయింది. ఎందుకంటే క్రితం రోజు భారీగా తగ్గిన పసిడి ధరలు ఇవాళ మళ్లీ పెరిగాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు, భౌగోళిక ఉద్రిక్తతలు, చమురు ధరలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు వంటి కీలక అంశాలు బంగారం ధరలు పెరిగేందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావమూ బంగారం ధరలపై కనిపిస్తోంది. దీంతో అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో పసిడి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశీయ మార్కెట్లోనూ బంగారం ధరల పెరుగుదల కనిపిస్తోంది. క్రితం రోజు తగ్గినా మళ్లీ సీన్ రివర్స్ అయింది. ఒక్కరోజులోనే బంగారం ధరల్లో మార్పు వచ్చింది. పసిడి ధరలు ఇవాళ పెరిగాయి. ఈ క్రమలో జూన్ 22వ తేదీన హైదరాబాద్‌లో తులం బంగారం రేటు ఎంతుందో తెలుసుకుందాం.అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో పసిడి ధరలు పెరిగాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 3368 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ ధర ఔన్సుకు 36.03 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక ఇండియన్ కరెన్సీ రూపాయి మారకం విలువ గ్లోబల్ మార్కెట్లో డాలర్‌తో పోల్చినప్పుడు రూ.86.620 వద్ద ఉంది. ఇది ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిగా చెప్పవచ్చు.

**హైదరాబాద్‌లో పెరిగిన బంగారం ధరలు**

హైదరాబాద్ బులియన్ మార్కెట్ల పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. క్రితం రోజు 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు రూ. 600 మేర తగ్గగా ఇవాళ రూ.270 మేర పెరిగింది. దీంతో తులం బంగారం రేటు రూ. 10,0750 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై క్రితం రోజు రూ.550 మేర తగ్గగా ఇవాళ రూ.250 మేర పెరిగింది. దీంతో ఇవాళ తులం ఆభరణాల గోల్డ్ రేటు రూ. 92 వేల 350 వద్ద ఉంది.

హైదరాబాద్ మార్కెట్లో బంగారంతో పోటీ పడుతూ ఆకాశమేహద్దుగా దూసుకెళ్తోన్న వెండి రేటు క్రితం రోజు భారీ ఊరట కల్పించింది. కిలో వెండి రేటు నిన్న రూ.2000 మేర తగ్గిన సంగతి తెలిసిందే. ఇవాళ ఎలాంటి మార్పు లేదు. దీంతో కిలో వెండి ధర రూ. 1,20,000 వద్ద ట్రేడవుతోంది.పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు జూన్ 22వ తేదీన ఉదయం 7 గంటల సమయంలో ఉన్నవి. అయితే. పసిడి ధరలు మధ్యాహ్ననికి మారవచ్చు. కొనుగోలు చేసే ముందే తెలుసుకుంటే మంచిది. అలాగే పన్నులు కలిపితే బంగారం ధరలు ప్రాంతాల వారీగా వేరు వేరుగా ఉంటాయి.

## కొత్తగా 'హోమ్ లోన్' తీసుకునేవారికి ఎల్ఐసీ గుడ్‌న్యూస్..




**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు సొంతింటి కల నెరవేర్చుకునేందుకు హోమ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నారా? ఏ బ్యాంకులో లోన్ తీసుకోవాలో తెలియడం లేదా? ఎక్కడ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే అక్కడ తీసుకోవడం ద్వారా నెల నెలా చెల్లించాల్సిన ఈఎంఐల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే కీలక పాలసీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు మేర తగ్గించిన క్రమంలో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు రుణలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తమ కస్టమర్లకు శుభవార్త చెప్పింది భారతీయ జీవిత బీమా సంస్థ అనుబంధ సంస్థ, గృహ రుణాలు అందించే ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌కొత్తగా మంజూరు చేసే గృహ రుణాలపై వడ్డీ రేటును 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించినట్లు తాజాగా ప్రకటించింది ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ . దీంతో కొత్తగా హోమ్ లోన్ తీసుకునే వారికి 7.50 శాతం నుంచే లోన్ లభించనుంది. ఈ తగ్గించిన వడ్డీ రేటు ఇప్పటికే అమలులోకి వచ్చినట్లు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ తెలిపింది. కొత్తగా ఇంటి కోసం రుణం తీసుకునే వారికి ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సంస్థ తెలిపింది.ఎల్ఐసీ హౌసింగ్ ఫౌనాన్స్ 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, గృహ రుణాలను మరింత అందుబాటులోకి తెచ్చామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ త్రిభువన్ అధికారి తెలిపారు. అందుబాటు ధరలోని ఇళ్లు, అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసే మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తక్కువ వడ్డీకే హోమ్ లోన్ లభిస్తున్న క్రమంలో ఎక్కువ మంది సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ముందుకు వస్తారని అభిప్రాయపడ్డారు. చాలా బ్యాంకులతో పోలిస్తే ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ తక్కువ వడ్డీకే హోమ్ లోన్స్ ఇస్తోంది. 7.50 శాతం నుంచే వడ్డీ మొదలవుతోంది.

ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన క్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా మూడు ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్షా సమావేశాల్లో రెపో రేటును తగ్గించింది. ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 పాయింట్లు, జూన్ నెలలో 50 పాయింట్ల చొప్పున మొత్తంగా 100 బేసిస్ పాయింట్ల మేర వడ్డీని తగ్గించింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి పరిమితమైంది. దీంతో రెపో రేటుతో లింక్ అయి ఉన్న రుణాల వడ్డీ రేట్లు ఆ స్థాయిలో దిగివస్తున్నాయి. బ్యాంకులు, బ్యాంకింగేతర ఫైనాన్షియల్ సంస్థలు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.

# రెండుగా విడిపోతున్న టాటా కంపెనీ.. చైర్మన్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ- నవభూమి:**టాటా గ్రూప్‌లో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. దిగ్గజ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన వ్యాపారాన్ని 2 కంపెనీలుగా విభజించే డీమెర్జర్ ప్లాన్ 2024 మార్చిలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024 ఆగస్టులో బోర్డు సైతం ఆమోదం తెలిపింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్ కమర్షియల్ వెహికిల్ అనే రెండు వేకంపెనీలుగా మారనుంది. ఈ ప్రక్రియ ఎప్పటి వరకు పూర్తవుతుందనే అంశంపై టాటా సన్స్, టాటా మోటార్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మాట్లాడారు. జూన్ 20వ తేదీన జరిగిన 80వ వార్షిక సర్వసభ్య సమావేశంలో స్పష్టత ఇచ్చారు. టాటా మోటార్స్ డీమెర్జర్ 2025 క్యాలెండర్ సంవత్సరంలో పూర్తవుతుందని తెలిపారు.

ఈ ఏడాది చివరి నాటికి టాటా మోటార్స్ సంస్థ రెండు కంపెనీలుగా మారబోతుందని తెలుస్తోంది.మార్చి 31, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కమర్షియల్ వెహికల్స్, ప్యాసింజర్ ఎలక్ట్రిక్ వెహికల్స్, వ్యాపారాల విజయాలు, సహకారాలను ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రస్తావించారు. కమర్షియల్ వెహికల్స్ వ్యాపారం ప్రతిపాదిత విభజన ఈ క్యాలెండర్ సంవత్సరంలో పూర్తవుతుందని, ఈ మూడు వ్యాపారాలు ముందుకు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. 'మేము ఈ సంవత్సరం చివరి త్రైమాసికంలో విభజన జరుగుతుందని భావిస్తున్నాము. మొదట ప్యాసింజర్ వెహికల్ కంపెనీ లిస్ట్ అవుతుంది, ఆ తర్వాత కమెర్షియల్ వెహికల్ కంపెనీ కొన్ని నెలల తర్వాత లిస్ట్ అవుతుంది. ఇది అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికం సమయంలో జరుగుతుందని మేము అంచనా వేస్తున్నాము' అని ఆయన అన్నారు.

సాంకేతికతలు వేరుగా ఉండటం వల్ల విభజన ప్రతి కంపెనీకి పని చేసే స్వేచ్ఛను ఇస్తుందన్నారు ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్. కమర్షియల్ వెహికల్ వ్యాపారం అభివృద్ధి చెందే విధానం, ప్యాసింజర్ వెహికల్ వ్యాపారం అభివృద్ధి చెందే విధానం చాలా భిన్నంగా ఉంటాయన్నారు. గత 4-5 సంవత్సరాలుగా, ఈ మూడు యూనిట్లు ఆర్థికంగా బలంగా ఉన్నాయని, బలమైన బ్యాలెన్స్ షీట్ కలిగి ఉన్నాయని గుర్తు చేశారు.టాటా మోటార్స్ విభజన ప్రణాళిక ప్రకారం, షేర్ ఎంటిటిల్మెంట్ నిష్పత్తి 1:1గా నిర్ణయించారు. దీని అర్థం, టాటా మోటార్స్ (%ుమీ%) చెందిన ప్రతి షేరుకు వాటాదారులు కమర్షియల్ వ్యాపారాన్ని కలిగి ఉండే కొత్త కంపెనీలో ఒక షేరును పొందుతారు. రెండు కంపెనీల షేర్లు ఒక్కొక్కటి రూ. 2 ముఖ విలువ కలిగి ఉంటాయి. కార్పొరేట్ చర్యలో వాటాదారుల భాగస్వామ్యం కోసం అర్హతను నిర్ణయించడానికి టాటా మోటార్స్ విభజన రికార్డు తేదీని త్వరలో ప్రకటించనుంది.

**టాటా మోటార్స్ షేరు ధర**

టాటా మోటార్స్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ ఈవారం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది. అయితే శుక్రవారం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి 0.5 శాతం లాభంతో రూ. 675.50 వద్ద ముగిసింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ మార్జిన్లు తగ్గవచ్చనే ఆందోళనల నేపథ్యంలో అంతకు ముందు ట్రేడింగ్ సెషన్లో ఇన్వెస్టర్లు ఈ షేర్లను విక్రయించారు. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 1,179 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 536 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 2.49 లక్షల కోట్లుగా ఉంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో 7 కొత్త పథకాలు



**న్యూఢిల్లీ- నవభూమి:** ఈక్విటీ పెట్టుబడిదారులకు అలర్ట్. ఈ వారం మ్యూచువల్ ఫండ్స్ మరో 7 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణం, ఇన్వెస్టర్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలంలో హైరిటర్న్ అందించే లక్ష్యంతో ఈ న్యూ ఫండ్ ఆఫర్స్ తీసుకొస్తున్నాయి అసెట్ మేనేజ్మెంట్ కంపెనీలు. మొత్తం 7 కొత్త పథకాలు వస్తుండగా జూన్ 23 నుంచి సబ్‌స్క్రిప్షన్ మొదలవుతోంది. జూన్ 27వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. వీటిల్లో రెండు ఇండెక్స్ ఫండ్స్, ఒక స్మాల్ ఫండ్, ఒక లో డురేషన్ ఫండ్, థెమాటిక్ ఫండ్, ఈటీఎఫ్ ఫండ్, ఫండ్ ఆఫ్ ఫండ్స్ వంటివి ఉన్నాయి. ఆయా స్కీమ్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**ఎస్‌బీఐ నుంచి కొత్త స్కీమ్..**

దిగ్గజ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ నుంచి ఎస్‌బీఐ నిఫ్టీ 200 మూమెంటమ్ 30 ఇండెక్స్ ఫండ్ ( SBI Nifty 200 Momentum 30 Index Fund ) తీసుకొచ్చింది. దీంతో పాటు కోటక్ నిఫ్టీ 200 క్వాలిటీ 30 ఇండెక్స్ ఫండ్ వస్తోంది. ఈ రెండు పథకాల సబ్‌స్క్రిప్షన్ జూన్ 23 (సోమవారం) రోజున మొదలవుతోంది. ఎస్‌బీఐ స్కీమ్ జులై 3న ముగియగా, కోటక్ ఫండ్ జులై 7 వరకు అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ కనీస పెట్టుబడి రూ.5 వేలుగా ఉండగా, కోటక్ నిఫ్టీ ఫండ్‌లో రూ.100గా ఉంది.బజాజ్ ఫిన్‌సర్వ్ స్మాల్ క్యాప్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూన్ 27వ తేదీన మొదలై జులై 11వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.500గా ఉంది. ఇక హెచ్‌డీఎఫ్‌సీ నుంచి హెచ్‌డీఎఫ్‌సీ ఇన్నోవేషన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూన్ 27న మొదలై జులై 11వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. వీటిల్లో కనీస పెట్టుబడి రూ.100గా ఉంది. అలాగే యూనియన్ లో డ్యూరేషన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూన్ 26వ తేదీన మొదలై జులై 3 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.1000గా ఉంది.

కోటక్ నిఫ్టీ 200 క్వాలిటీ 30 ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూన్ 23వ తేదీన ప్రారంభమై జులై 7వ తేదీన ముగుస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.5 వేలుగా ఉంది. జెరోధా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (Zerodha Silver ETF FoF) సబ్‌స్క్రిప్షన్ జూన్ 23వ తేదీన మొదలవుతుంది. జులై 4వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.500గా ఉంది.

# ఎమర్జెన్సీగా క్యాష్ కావాలా?




**న్యూఢిల్లీ- నవభూమి:**క్రెడిట్ కార్డులు అనేక సందర్భాల్లో మనకు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి, ముఖ్యంగా తక్షణ అవసరాల సమయంలో. అయితే, వీటిని జాగ్రత్తగా ఉపయోగించడం చాలా ముఖ్యం. సరికొత్త ఆఫర్లను తెలుసుకుని,ఈఎంఐ వంటి సదుపాయాలను వినియోగించడం ద్వారా, మీరు మీ వ్యయాలను తగ్గించుకోవచ్చు. అలాగే, బిల్లులను సమయానికి చెల్లించడం ద్వారా అధిక వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. క్రెడిట్ కార్డులను తెలివితో ఉపయోగిస్తే, మీరు నష్టాల నుండి తప్పించుకోవచ్చు. కొన్నిసార్లు ఊహించని ఖర్చులు ఎదురైనప్పుడు క్రెడిట్ కార్డులు ఆదుకుంటాయి. డబ్బులు అందుబాటులో లేని సమయంలో క్రెడిట్ కార్డు లను ఉపయోగించి ఆర్థికంగా ఎలా రక్షణ పొందవచ్చో మనం ఇప్పుడు తెలుసుకుందాం. క్రెడిట్ కార్డు రుణం ఏ సందర్భాల్లో తీసుకోవచ్చో కూడా చూద్దాం. చాలా మందికి కొన్ని అత్యవసర పరిస్థితుల్లో వారి దగ్గర డబ్బులు ఉండకపోవచ్చు. ఇలా ఖర్చుల్ని తప్పించుకోలేని పరిస్థితుల్లో క్రెడిట్ కార్డులు వారికి చాలా వరకు ఉపయోగపడతాయి. మరి ఏ పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు లోన్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు అనేది తెలుసుకుందాం.

**మెడికల్ ఎమర్జెన్సీ..**

ఈ రోజుల్లో ఆస్పత్రిలో చేరాల్సి వస్తే పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం అకస్మాత్తుగా రావొచ్చు. అప్పుడు వెంటనే ఆస్పత్రిలో చేరాల్సి ఉంటుంది. ఇదే సమయంలో కొందరికి హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఉండదు. ఉన్నా కూడా అది చాలకపోవచ్చు. అప్పుడు క్రెడిట్ కార్డుపై ఆధారపడాల్సి వస్తుంది. మెడికల్ ఎమర్జెన్సీ విషయంలో.. ఆస్పత్రి బిల్లులు, మందుల కోసం క్రెడిట్ కార్డు నుంచి లోన్ తీసుకొని కట్టేయొచ్చు.ప్రయాణాలు..

కొన్ని సార్లు కుటుంబంలోని ముఖ్యమైన వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురికావడం, మరణించడం వంటివి జరుగుతుంటాయి. అప్పుడు.. కుటుంబం మొత్తం అక్కడికి చేరుకోవాలంటే విమాన ప్రయాణాలు వంటివి చేయాల్సి రావొచ్చు. కానీ విమాన ప్రయాణం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నది. అప్పుడు కూడా చేతిలో డబ్బు లేకుంటే.. క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి.ఇంటి మరమ్మతులు..

ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఒక్కోసారి అనుకోని సంఘటనలు జరిగితే.. ఇంటికి పెద్ద మరమ్మతులో అవసరం పడొచ్చు. వెంటనే ఈ పని చేయించకపోయినా ఇంటిని సరిగ్గా ఉపయోగించుకోలేకపోవచ్చు. అప్పుడు తక్కువ వడ్డీకి దొరికే టాపప్ హోం లోన్స్ కోసం ప్రయత్నించాలి. సాధ్యం కాకుంటే క్రెడిట్ కార్డు ద్వారా హోమ్ రిపేర్ ఖర్చుల్ని భర్తీ చేయొచ్చు.

**వాహన రిపేర్స్..**

మీ మోటార్ వాహనం బ్రేక్ డౌన్ అయినా.. ఇతర డ్యామేజీలు ఉన్నా.. చేతిలో నగదు లేని పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు ఉపయోగించడం ఉత్తమం. ఇదే సమయంలో ఉన్నట్లుండి ఉద్యోగం కోల్పోయిన పరిస్థితుల్లో కనీసం 6 నెలలకు సరిపడా అత్యవసర నిధి లేకుంటే ఇక్కడ కూడా క్రెడిట్ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇంకా పిల్లల స్కూల్ ఫీజుల కోసం కూడా చేతిలో నగదు లేని పరిస్థితుల్లో.. క్రెడిట్ కార్డు ఉపయోగించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.క్రెడిట్ కార్డు లోన్ తీస్కొని.. సదుపాయం ద్వారా తిరిగి చెల్లించొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లులను సకాలంలో చెల్లించడం చాలా ముఖ్యం. లేకపోతే అధిక వడ్డీ రేట్లు, ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. క్రెడిట్ కార్డును అతిగా వాడటం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. క్రెడిట్ కార్డు వినియోగంపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం.చివరగా.. క్రెడిట్ కార్డు అనేది ఒక వరంలాంటిది, కానీ దానిని శాపంగా మార్చుకోకూడదు. క్రెడిట్ కార్డు వినియోగంపై శ్రద్ధ వహించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు.

## సిఫారసు ఉంటేనే పరిశ్రమకు సై నిలిచిపోయిన దరఖాస్తుల పరిశీలన


**హైదరాబాద్- నవభూమి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కునారిల్లుతున్నది. పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులు నుంచి వస్తున్న దరఖాస్తులకు దిక్కూ మొక్కూ లేకుండా పోయింది. అనేక నెలలుగా దరఖాస్తులను పరిశీలించే నాథుడే లేకపోవడంతో అవి కుప్పలుతెప్పలుగా పేరుకుపోయాయి. రాష్ట్రంలో ఏదైనా పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే ముందుగా అనుమతుల కోసం టీజీఐఐసీకి దరఖాస్తు చేసుకోవాలి. ఆ పత్రాలన్నీ సవ్యంగా ఉంటే అనుమతులు మంజూరు చేసి, దరఖాస్తుదారులు కోరుకున్న పారిశ్రామికవాడలో నిర్ణీత ధరకు భూమిని కేటాయిస్తారు.

ఇదే క్రమంలో ఎంతో మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ కరుణించేవాడు లేకుండా పోయింది కాంగ్రెస్ సర్కార్ పరిపాలనలో. ఉదాహరణకు నల్గొండకు చెందిన ఓ ఔత్సాహిక పారిశ్రామిక వేత్త దండు మల్కాపూర్‌లో ఎంఎస్ఎంఈ యూనిట్ ఏర్పాటుకు గతేడాది ఫిబ్రవరిలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, ఇంతవరకు అతని దరఖాస్తు పరిశీలించిన పాపనపోలేదు. అదే ప్రాంతంలో యూనిట్ ఏర్పాటునకు సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్న వేరొకరికి మాత్రం వెంటనే అనుమతులు మంజూరయ్యాయి. కరీంనగర్ జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు గత ఏడాది ఆగస్టులో దరఖాస్తు చేసుకున్న ఓ వ్యక్తికి ఇంతవరకు అనుమతులు మంజూరు కాలేదు.దరఖాస్తులో కానీ, అర్హతల్లో కానీ ఎటువంటి లోపాలు లేవు. అయినా ఆయన దరఖాస్తును పరిశీలించిన నాథుడే లేడు. ఇవి మచ్చుకకి ఒకటి రెండు మాత్రమే. టీజీఐఐసీలో ఇటువంటివి తవ్వుతున్నా కొద్ది బయట పడుతున్నాయి. అనుమతుల కోసం దరఖాస్తు చేసేవారు మంత్రిదో, లేక స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధిదో సిఫారసు తీసుకొని వెళ్తే తప్పా అనుమతులు మంజూరయ్యే పరిస్థితి లేదు. పరిశ్రమకు అనుమతి కోరుతూ ఆన్‌లైన్ ద్వారా నిత్యం పదుల సంఖ్యలో టీజీఐఐసీకి దరఖాస్తులు వస్తాయి.వాటిని ప్రతివారం అధికారులు పరిశీలించి అందులో అన్నీ సవ్యంగా ఉన్నవాటికి అనుమతులు మంజూరు చేస్తారు. గతంలో ప్రతివారం 50 నుంచి 60 వరకు అనుమతులు మంజూరయ్యేవి. టీఎస్ఐపాస్ చట్టం ద్వారా 2015 నుంచి 2023 వరకు సుమారు 24,241 అనుమతులు మంజూరుచేశారు. ఇందులో తయారీ రంగంలో 21,921 యూనిట్లు కాగా, మిగిలినవి సేవల రంగానికి సంబంధించినవి. దరఖాస్తు చేసుకున్నవారికి టీజీఐఐసీ అధికారులు మెసేజ్ ద్వారా వెంటనే దరఖాస్తు పురోగతి వివరాలు, ఇంటర్వ్యూల వివరాలు అందించేవారు. అనుమతులు సైతం ఆన్‌లైన్ ద్వారా పొందే వెసులుబాటు కల్పించారు.కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. ఆన్‌లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులను పరిశీలించే నాథుడే కరువయ్యాడు. టీజీఐఐసీ అధికారులు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల సిఫారసులు ఉన్నవాటిని మాత్రమే ప్రాసెస్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రస్తుతం 2 వేలకు పైగా దరఖాస్తులు పేరుకుపోయినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నరలో మంజూరైన అనుమతులు కేవలం 190 మాత్రమే కావడం గమనార్హం. దీన్నిబట్టి పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించుకోవచ్చు.

**చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ నేతలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొందరికి అనుమతులు మంజూరు చేసినప్పటికీ స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అభ్యంతరం చెప్పడంతో వాటిని నిలిపివేశారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఉదాహరణకు కీసర ప్రాంతంలోని ఓ పారిశ్రామికవాడలో ఒకరికి పరిశ్రమ ఏర్పాటుకు అనుమతించి భూమి కేటాయించగా, సదరు వ్యక్తి భూమి చదును చేసుకునేందుకు వెళ్లగా స్థానికంగా ఉండే ఓ కాంగ్రెస్ నేత పనులు నిలిపివేసినట్లు తెలిపారు.

# హైదరాబాద్ ఐటీ.. ఆఫీసులకు అక్కడే ఫుల్ డిమాండ్..



**హైదరాబాద్ - నవభూమి:** హైదరాబాద్ ఐటీ రంగం ఒకే దిక్కుకు పరిమితమవుతోంది. ఐటీ కంపెనీలు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలకే పరిమితం కావడానికి.. ఉద్యోగులు ఇతర ప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడకపోవడమే కారణం. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నా, మౌలిక సదుపాయాల కొరత వల్ల ఐటీ విస్తరణ జరగడం లేదు. కొలియర్స్ సంస్థ నివేదిక ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాంతాల్లో కార్యాలయాలకు డిమాండ్ మరింత పెరగనుంది. ఐటీ రంగాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించడానికి ప్రభుత్వం సామాజిక సదుపాయాలు కల్పించాలని రియల్ ఎస్టేట్ నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో ఒక వ్యాపారవేత్త బంజారాహిల్స్‌లో అత్యాధునిక ఐటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కానీ, ఉద్యోగులు ఆ ప్రాంతంలో పనిచేయడానికి ఇష్టపడలేదు. దీంతో ఏడాది తిరగకుండానే ఆఫీసును ఖాళీ చేసి గచ్చిబౌలికి మార్చాల్సి వచ్చింది. "మాదాపూర్, గచ్చిబౌలి చుట్టుపక్కల తప్ప ఇతర ప్రాంతాల్లో పనిచేసేందుకు ఉద్యోగులు సుముఖంగా లేకపోవడంతో, నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం మారకతప్పలేదు" అని ఆ కంపెనీ యజమాని చెప్పారు. అంటే, ఉద్యోగులు ఒకే ప్రాంతంలో పనిచేయడానికి ఇష్టపడుతున్నారు.

ప్రభుత్వం ఐటీ రంగాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని చూస్తోంది. కానీ, ఐటీ కంపెనీలు మాత్రం మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. కొలియర్స్ అనే సంస్థ ఆఫీస్ మైక్రో మార్కెట్లపై ఒక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదికలో కొన్ని విషయాలు వెల్లడించింది. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో కార్యాలయాల ఏర్పాటుకు డిమాండ్ ఉన్న 15 ప్రాంతాలను గుర్తించారు. అందులో హైదరాబాద్ నుంచి రెండు ప్రాంతాలు ఉన్నాయి. ఆ రెండు ప్రాంతాలకు చాలా డిమాండ్ ఉంది. రాబోయే కొన్నేళ్లలో సగటున ప్రతి సంవత్సరం 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం అవసరం అవుతుంది. 2020 తర్వాత మొత్తం డిమాండ్‌లో ఈ ప్రాంతాల వాటా 65 శాతం వరకు ఉంది. సరఫరా వాటా కూడా 76 శాతంగా ఉంది. ఐటీ ఉద్యోగులు నివాసం ఉండటానికి కూడా ఈ ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు.మాదాపూర్, హైటెక్‌సిటీ, రాయదుర్గం, కొండాపూర్ ప్రాంతాలను సెకండరీ బిజినెస్ డిస్ట్రిక్ట్ అంటారు. 2025 నాటికి ఇక్కడ 66.4 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ భవనాలు ఉన్నాయి. 2020 నుంచి 2025 వరకు 27.9 మిలియన్ చదరపు అడుగుల కొత్త భవనాలు వచ్చాయి. ఇక్కడ 11.7 శాతం ఖాళీలు ఉన్నాయి. ఇక్కడ నెలకు చదరపు అడుగు సగటు అద్దె రూ. 94కు చేరింది.

గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ప్రాంతాల్లో 43.9 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాల భవనాలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 28.4 మిలియన్ చదరపు అడుగుల కొత్త భవనాలు వచ్చాయి. ఇక్కడ ఖాళీలు 39.6 శాతంగా ఉన్నాయి. ఇక్కడ అద్దెలు నెలకు సగటున చదరపు అడుగుకు రూ. 70.5గా ఉంది.దేశంలోని ప్రధాన నగరాల్లో హైదరాబాద్ ఐటీ వాటా ఎలా ఉందో చూద్దాం. గ్రేడ్-ఏ కార్యాలయ భవనాల్లో 50 శాతం వరకు దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లోని పది ప్రాంతాల్లోనే ఉన్నాయి. బెంగళూరు నగరం మూడు ప్రాంతాల్లో కలిపి 21 శాతం వాటాతో మొదటి స్థానంలో ఉంది. హైదరాబాద్‌లో 14 శాతం, ముంబైలో 6 శాతం, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై మూడేసి శాతం వాటా కలిగి ఉన్నాయి. 2020 నుంచి 2025 వరకు 255 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్లోబల్ క్యాపబుల్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. వీటి ఏర్పాటులో బెంగళూరు 20 శాతం వాటాతో మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ 16 శాతంతో రెండో స్థానంలో ఉంది.ఇతర ప్రాంతాలకు విస్తరించాలంటే ఏం చేయాలి?హైదరాబాద్‌లోని పశ్చిమ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఐటీ కారిడార్‌లో నెలవారీ అద్దెలు చదరపు అడుగుకు రూ.70.5 - రూ.94 మధ్యలో ఉన్నాయి. తూర్పు, ఉత్తర హైదరాబాద్ ప్రాంతాల్లో అద్దెలు చాలా తక్కువగా ఉన్నాయి. కానీ, ఆ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన ఉద్యోగులు పనిచేయడానికి ఇష్టపడటం లేదు. దీనికి కారణం ఆ ప్రాంతాల్లో సామాజిక సదుపాయాలు లేకపోవడమే. సామాజిక సదుపాయాలు అంటే ఉద్యోగులకు కావలసిన వసతులు, సౌకర్యాలు.




## కన్నడ స్టార్ దర్శకుడితో శివరాజ్‌కుమార్ మూవీ.. పూజ కార్యక్రమాలతో ఘనంగా మొదలు

సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగులో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయాడు దర్శకుడు హేమంత్ రావు తాజాగా కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా శివరాజ్‌కుమార్‌తో పాటు చిత్రబృందం హాజరైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను చిత్రబృందం తాజాగా పంచుకుంది.

ఇక గోధి బన్న సాధారణ మైకట్టు కవలుదారి (తెలుగులో కపటధారి), భీమ సేన నల మహారాజు , సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



## విజయ్ దేవరకొండపై.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండపై తెలంగాణ హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పాతకాలంలో గిరిజన తెగలు కొట్లాడుకున్నట్టే, ఇప్పుడు ఇండియా,పాకిస్తాన్ దేశాలు కొట్లాడుకుంటున్నాయని ఆదివాసులపై విజయ్ దేవరకొండ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుతో ఆయనపై ఈ కేసు నమోదైంది. ఈ వ్యాఖ్యలు గిరిజనులను కించపరిచేలా ఉన్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆదివాసులు, గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేయడంతో పాటు అనేక చోట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నిన్న రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదు మేరకు పోలీసులు విజయ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇప్పుడీ వార్త టాలీవుడ్‌లో చర్చనీయాంశం అయింది.సినిమా టైమింగ్స్‌మే1న తమిళ స్టార్ హీరో సూర్య నటించిన రెట్రో సినిమా విడుదల నేపథ్యంలో ఏప్రిల్ నెల 26న నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అదే సమయంలో పెహల్గాం ఉగ్ర దాడికి సంబంధించిన వార్తలు పతాక స్థాయిలో ఉన్న నేపథ్యంలో ఆ ఉగ్రదాడిని ఖండిస్తూ కొన్ని కామెంట్స్ చేశారు. 'పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదని.. అక్కడి ప్రజలకే విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వం మీద ఎటాక్ చేస్తారన్నారు. కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే.. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా పని లేకుండా కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి' అని అన్నారు. సినిమా టైమింగ్స్‌ఇప్పుడవే వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయంటూ ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సంఘాలు తప్పుబట్టాయి. ఈ కామెంట్స్ ఆదివాసీల సంస్కృతి, జీవన విధానాన్ని అవమానించేలా ఉన్నాయని వారు ఆరోపించారు. హీరో విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆ కేసు నమోదు చేశారు. తర్వాత ఏం జరుగబోతుందనే ఇప్పుడు ఆసక్తికరంగా మరింది. ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉండగా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. జూలై చివరి వారంలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## బసవతారకం సిల్వర్ జూబ్లీ వేడుకలు.. బాలయ్య ఆసక్తికర కామెంట్స్



బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పైలాన్ ను ఆవిష్కరించారు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణ.. మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని డబ్బులు, లాభాల కోసం ఏర్పాటు చేసింది కాదని అన్నారు. వ్యక్తిగత నష్టం వలన కలిగిన ఆలోచన నుండి పుట్టిందని అన్నారు. నా తల్లి క్యాన్సర్‌తో చనిపోవడం వలన అందరికి క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతోనే నా తండ్రి ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 110 బెడ్స్‌తో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ ఈ రోజు స్టేట్ ఆఫ్ ఆర్ట్ పరికరాలతో దేశంలోనే అత్యున్నత ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు.అయితే ఈ ఆసుపత్రికి సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రభూత్వానికి, అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ బాలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఏపీలో కూడా సహకారం అందిస్తున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కూడా బాలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.. వెయ్యి బెడ్స్‌తో త్వరలో అమరావతిలో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించిన ఆయన 300 బెడ్స్‌తో తొలి దశలో ఆసుపత్రిని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఎంతో మంది దాతలు మంచి సంకల్పంతో ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించారని బాలయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణతో పాటుగా.. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సమయంలో బాలయ్య.. తనకు దామోదర రాజ నరసింహ పేరుతో ఒక సినిమా చేయాలని ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## రితిక సింగ్.. ఇలా మారిందేంటి!



వెంకటేశ్ గురు సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన బ్యూటీ, రియల్ కిక్ బాక్సర్ రితికా సింగ్ ఆ తర్వాత తెలుగులో ఒకటి రెండు సినిమాలు చేసి పూర్తిగా కనుమరుగైంది. ఆపై ఎక్కువగా తమిళ సినిమాల్లోనే కోలీవుడ్‌లో ఇరుది చుట్రు, అండవన్ కట్టలై, శివలింగా, ఓ మై కడవులే, మళై పిడిక్కాద మణిదన్ సినిమాలతో పాటు చివరగా రజనీకాంత్ వేట్టైయన్‌లో పోలీసాఫీసర్‌గా మెప్పించిన ఉత్తరాది భామ రితికా సింగ్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమా టైమింగ్స్‌అయినా సినీ అవకాశాలు దక్కించుకోవడంలో విఫలమవుతున్న ఈ బ్యూటీ అందాల ఆరబోతలో మాత్రం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తూ వార్తల్లో నిలుస్తోంది. నిరంతరం సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే రితిక.. కొన్ని రోజుల క్రితం మరింత నాజూగ్గా మారి గ్లామర్ డోస్ పెంచి మరీ రకరకాల యాంగిల్స్‌లో ఫొటోలు సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తు కుర్రకారును కవ్విస్తోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇప్పటివరకు చేసిన ఫొటోషూట్లను తలదన్నేలా, తన ఫాలోవర్స్ ఖంగు తినేలా హాట్ హాట్ ఫోజులతో షాకిచ్చింది.బాత్ రూం, కిచెన్, బెడ్ రూం రకరకాల ప్లేస్‌లలో వివిధ భంగిమల్లో ఫోజులిస్తూ హొయలు పోయింది. ఈ చిత్రాలు చూసిన వారంతా.. రితిక ఏంటి ఇంతగా చేంజ్ అయింది, చూస్తున్నది నిజమేనా అనుకుంటున్నారు.అంతేకాదు తోటి హీరోయిన్లు ఇషా రెబ్బా, రుహానీ శర్మ, షాలినీ పాండే, శివాత్మిక, ఫరియా అబ్దుల్లా వంటి సౌత్ హీరోయిన్లు వావ్.. సూపర్ హాట్ గర్ల్ అంటూ కామెంట్లతో రితిక రితికా సింగ్‌అందాన్ని ఆకాశానికెత్తేశారు. ఈ విషయంపై రితికా సింగ్ స్పందిస్తూ, 'గత కొన్ని రోజులుగా నా బరువుపై ఎంతో ఆందోళన చెందా. నన్ను అద్దంలో చూసుకుని, ఇప్పు టివరకు కనిపించని విధంగా నాజూగ్గా మారాలని భావించాను. అందుకోసం ఆహార నియమాలతో పాటు కఠోర వ్యాయామాలు చేశాను. ఇది ఎంతగానో ఫలించింది.

## బాలయ్య బ్యూటీనా.. మజాకా!

అఖండ, డాకూ మహారాజ్ చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్న ప్రగ్యా జైస్వాల్ బికినీల్లో అదిరిపోయే ట్రీట్ ఇస్తోంది. తెలుగులో 'కంచె' సినిమాతో ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్ హాట్ ఫేవరేట్ అయింది కథానాయిక ప్రగ్యా జైస్వాల్ %బాలయ్య సినిమాలు అఖండ, డాకూ మహారాజ్ చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ మళ్లీ బాలకృష్ణతోనే ఇప్పుడు అఖండ2 చేస్తుంది. ఇవి తప్పితే పెద్దగా మరి వేరే సినిమాలు ఆమె చేతిలో ఉన్నట్లు తెలియడం లేదు.అయితే ఇప్పటి వరకు చేసిన తెలుగు సినిమాల్లో అధిక శాతం నిండైన చీరల్లో మాత్రమే కనిపించి గర్ల్ నెక్స్ట్ డోర్ అన్నట్లు ఉంటే ఈ బ్యూటీ అప్పుడప్పుడు సడన్‌గా స్టైల్ మార్చి అందరికీ షాక్ ఇస్తూ ఉంటుంది.



సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్లకు తన హాట్‌నెస్‌తో మెంట లెక్కిస్తోంది. వారానికోసారి బికినీల్లో దర్శణమిస్తూ అదిరిపోయే ట్రీట్ ఇస్తోంది.

తాజాగా తన మిత్ర బృందం రకుల్ ప్రీతి సింగ్, మంచు లక్ష్మిలతో కలిసి బాలీ ట్రిప్పుకు వెళ్లిన ఈ బ్యూటీ అక్కడ సముద్రంలో విహరిస్తూ క్రూయిజ్‌లో బ్లూ బికినీలో వివిధ భంగిమల్లో ఫోజులిస్తూ చూసే వారికి కనుల పండువ చేసింది.ప్రస్తుతం ఈ చిత్రాలు సామాజిక మాద్యమాలను షేక్ చేస్తుండగా వాటిని చూసినవారంతా బాలయ్య.. నీ బ్యూటీ అరాచకం చూడయ్య అంటూ కామమెంట్లు చేస్తున్నారు.. మీరూ ఓ లుక్కేయండి.

## '8 వసంతాలు' మేకింగ్ వీడియో చూశారా.!

యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం '8 వసంతాలు' ఈ సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మించగా.. మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ హీరోయిన్‌గా నటించింది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది.



## కళ్యాణి ప్రియదర్శన్.. ది బాస్ లేడీ వైబ్స్



క్యూట్ లుక్స్‌తో కుర్రకారు గుండెలి కొల్లగొడుతున్న ఈ బ్యూటీ ఎవరో పరిచయం చేయాలా? .. అసలు పరిచయమే అవసరం లేని పేరు- కళ్యాణి ప్రియదర్శన్. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తె. బలమైన సినీనేపథ్యం నుంచి వచ్చిన కళ్యాణి బహుభాషల్లో నటిగా వెలిగిపోతోంది. ఓవైపు మలయాళం, మరోవైపు తెలుగు, తమిళంలోను నటిస్తూ బిజీగా ఉంది. కళ్యాణి ప్రస్తుతం జెనీ అనే తమిళ చిత్రంలో నటిస్తోంది. దీంతో పాటు ఒడం కుతిర చదుం కుతిం అనే మలయాళ చిత్రం, లోకా- చాప్టర్ 1 (చంద్ర) అనే మలయాళ సూపర్ హీరో ఫిలింలోను నటిస్తూ బిజీగా ఉంది. లోకా చాప్టర్ 1 సినిమాని దుల్కార్ సల్మాన్ సహభాగస్వామిగా నిర్మిస్తున్నారు. కళ్యాణి సోషల్ మీడియాల్లోను బిజీగా ఉంది. ఈ బబ్లీ బ్యూటీ ఇటీవల కొంత ట్రెడిషన్ కి ఆవల ట్రెండీ లుక్స్ లో కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ఇంతకుముందే కళ్యాణి బికినీ లుక్ ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఇప్పుడు ట్రెడిషనల్ వైట్ టాప్, బ్రౌన్ ట్రాక్ ధరించి అదిరిపోయే ఫోజు ఇచ్చింది. ఆ భుజానికి తగిలించిన వైట్ హ్యాండ్ బ్యాగ్, బ్లాక్ గాగుల్స్, ఐఫోన్... కళ్యాణి ఇస్టయిల్ ప్రతిదీ కుర్రకారును ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కళ్యాణి కెరీర్ గ్రాఫ్‌ని పరిశీలిస్తే కొన్ని ఆసక్తికర చిత్రాల్లో నటించింది. ఈ భామ ప్రారంభం అసిస్టెంట్ ప్రొడక్షన్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆమె తెలుగు చిత్రం హలో (2017)లో కథానాయికగా నటనా రంగ ప్రవేశం చేసింది. ఉత్తమ ఆరంగేట్ర కథానాయికగా ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత హీరో (2019)తో తమిళ సినీ రంగంలో ప్రవేశించింది. వారణే అవశ్యముండ్ (2020)తో మలయాళ సినిమాకు పరిచయమైంది. ఆ తర్వాత చిత్రలహరి (2019), మానాడు (2021), హృదయం (2022), తాళ్ళుమాళ (2022), బ్రో డాడీ (2022) చిత్రాల్లో నటించింది. వీటిలో చివరిదానికి ఆమె మలయాళంలో ఉత్తమ నటిగా సైమా అవార్డును గెలుచుకుంది. ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తూ కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది.

## ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ మ్యాచ్.. మూడో రోజు కూడా వర్షం ఆటంకం కలిగిస్తుందా?




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా మంచి ఆరంభాన్ని అందుకుంది తొలి రోజు సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా రెండో రోజు కాస్త తడబడింది. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ కూడా దీటుగానే బదులిస్తోంది. అయితే హెడ్లింగ్లేలో వాతావరణం ఇరు జట్లను భయపెడుతోంది తొలి టెస్ట్ రెండో రోజైన శనివారం హెడ్లింగ్లేలో వర్షం కురిసింది. దీంతో గంటసేపు ఆటను నిలిపివేశారు. మూడో రోజైన ఆదివారం కూడా మ్యాచ్ సమయంలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. హెడ్లింగ్లేలో శనివారం కంటే ఎక్కువగానే వర్షం కురిసే అవకాశాలు 65 శాతం ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల మధ్యలో వర్షం కురిసే అవకాశం ఉందట. అయితే ఒకవేళ వర్షం కురిసినా రెండు గంటలకు మించి ఉండకపోవచ్చని వాతావరణ శాఖ సమాచారం.

## విరాట్ కోహ్లీకి రీప్లేస్‌మెంట్ అంత సులభంగా జరగదు: సౌరవ్ గంగూలీ




**న్యూఢిల్లీ-నవభూమి:** పరుగుల యంత్రం, కింగ్ విరాట్ కోహ్లీ అనూహ్యంగా టెస్ట్ క్రికెట్ నుంచి వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం చాలా మందికి షాక్ కలిగించింది. కోహ్లీ లాంటి దిగ్గజం లేకపోవడం టీమిండియాకు చాలా కష్టమని మాజీలు అభిప్రాయపడ్డారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని టీమిండియా మాజీ లెజెండ్ సౌరవ్ గంగూలీ కూడా వ్యక్తపరిచాడు. కోహ్లీ లాంటి ఆటగాడు మరొకరు దొరకడానికి టైమ్ పడుతుందని అభిప్రాయపడ్డాడు 'కోహ్లీ క్లాస్ ప్లేయర్. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు చేసే సామర్థ్యం అతడికి ఉంది. అతడు లేకపోవడం కచ్చితంగా టీమిండియాకు లోటే. కోహ్లీకి రీప్లేస్‌మెంట్ అంత సులభంగా జరగదు. కొద్దిగా సమయం పడుతుంది. అయితే ఇంగ్లండ్‌లో శుభ్‌మన్ గిల్ ఆడిన తీరు నన్ను ఆకట్టుకుంది. విదేశీ గడ్డపై గిల్ పాదాల కదలిక చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. అతడు అదే ఫుట్‌వర్క్‌తో ఆడితే కోహ్లీలాగానే టన్నుల కొద్దీ పరుగులు చేయగలడు. ఇంగ్లండ్‌తో ఆడిన ఇన్నింగ్స్‌లో గిల్ ఒక్క తప్పు కూడా చేయలేదు' అని సౌరవ్ గంగూలీ వ్యాఖ్యానించాడు.

## పట్టువదలొద్దు.. టీమిండియాకు ఇలాంటి అవకాశం మళ్లీ రాదు: సౌరవ్ గంగూలీ




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా మంచి ఆరంభాన్ని దుర్వినియోగం చేసుకుంది . తొలి రోజు సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా రెండో రోజు అటు బ్యాటింగ్, ఇటు ఫీల్డింగ్ విభాగాల్లో తడబడింది. ఓవర్‌నైట్ స్కోరు 359/3తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 471 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ కూడా దీటుగానే బదులిస్తోంది.

ఒకవైపు బుమ్రా పదునైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లకు పరీక్ష పెడుతున్నా మరో ఎండ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ అదే ఒత్తిడిని కొనసాగించలేకపోయారు. దీనికి తోడు ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేయడం కూడా ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. దీంతో ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 209/3తో పటిష్ట స్థితిలో నిలిచింది. టీమిండియా మెరుగైన స్థితి నుంచి ఇలాంటి పరిస్థితికి రావడంపై మాజీ ఆటగాడు సౌరవ్ గంగూలీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కెప్టెన్ గిల్, కోచ్ గంభీర్ స్ట్రాటీజీని ప్రశ్నించాడు. లీడ్స్‌లో ఇలాంటి అవకాశం మళ్లీ రాదని హెచ్చరించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**